# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

| prajakshetram.in |

సంపుటి: 01 | సంచిక: 265 | హైదరాబాద్ | మంగళవారం | 11-03-2025 | పేజీలు: 08




రిపోర్టర్లు కావలెను

కాల్ : 9177920459


## రిజల్ట్ చెక్ చేసుకున్నారా?

గ్రూప్1 ఫలితాలు ప్రకటించిన టీజీపీఎస్సీ



02

## చేసిన తప్పులు, అప్పులను ఎన్ని రోజులు

# కప్పిపుచ్చుతారు

జగన్‌ను ప్రగతిభవన్‌కు పిలిచి రాయలసీమ లిఫ్ట్‌కి అనుమతిచ్చింది కేసీఆర్ కాదా.?

కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తిచేస్తే ఏపీతో తలనొప్పి వచ్చేది కాదు

కట్టుడు.. కూల్చుడు అయ్యింది

కేసీఆర్ కుటుంబానికి అంత బరితెగింపు ఎందుకో..? : సీఎం రేవంత్ రెడ్డి



**మార్చ్ 10 (ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్‌ను ఓడించి, ఆయనను సీఎం పదవి నుంచి తొలగించిందీ తానేనని రేవంత్ స్పష్టం చేశారు. ఇక ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పూర్తిగా ఓటమి దక్కిందంటే, దానికి కారణం తానేనని కేటీఆర్ గుర్తుంచుకోవాలని హితవు పలికారు. "స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు?" అంటూ సీఎం రేవంత్ ప్రశ్నించారు. అధికారం

మిగతా 2వ పేజీలో

## ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

02

గురుకులాల్లో వరుస మరణాలు – చీకటి అధ్యాయం

విద్యార్థుల తల్లిదండ్రుల దుఃఖానికి స్పందించని ప్రభుత్వం

పూర్తిగా విఫలమైన ముఖ్యమంత్రి – కేటీఆర్ విమర్శలు



## పుష్ప టీమ్ కు మరో షాక్.. హైకోర్టులో ఇంకో పిటిషన్

- పుష్ప టీమ్ కు బిగ్ షాక్..
- కోర్టు కేసులతో ఇబ్బందుల్లో పుష్పరాజ్ యూనిట్..
- పుష్ప టీమ్ పై హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు..

03




## ప్రాణాలను అడ్డుపెట్టి భూములను కాపాడుకుంటాం

02

గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు బాధిత రైతుల ఆందోళన

పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం

## జీహెచ్ఎంసీ అధికారులకు తలసాని హెచ్చరిక

ఫుట్‌పాత్ వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయొద్దు

షాపుల అద్దె పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి



02

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎమ్మెల్సీ విమర్శలు

తెలంగాణ ఉద్యమంలో ఎలాంటి పాత్ర లేని వ్యక్తి రేవంత్ రెడ్డి

గడిచిన 15 నెలల్లో 1,52,918 కోట్ల అప్పు తీసుకొచ్చారు.

కేసీఆర్ తెచ్చిన అప్పులకు పూర్తి లెక్కలు చెబుతాము.

ప్రతిపక్ష నేతలు లక్షా 50 వేల కోట్ల అప్పులకు లెక్క చెప్పగలరా?

02



## పోసాని క్వాష్ పిటిషన్లపై విచారణ..

విజయవాడ పోలీసులు నమోదు చేసిన కేసులో పీటీ వారెంట్ అమలు చేశాం..

హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వం..

ఈ కేసు క్వాష్ చేయాలన్న పోసాని కృష్ణ మురళి పిటిషన్ డిస్మిస్..

02




## నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు..

- నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు
- నామినేషన్ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ (PCC) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- కాంగ్రెస్ కు మద్దతు పలికిన ఎంఐఎం

02



## 7 ఏళ్ల పోరాటం.. కోర్టు తీర్పుపై గర్వంగా ఉన్నాం

7 ఏళ్ల పాటు కొనసాగిన దర్యాప్తు

67 మంది సాక్షుల స్టేట్‌మెంట్ నమోదు

హత్య వెనుక భారీ సుపారి డీల్

కోర్టు తీర్పుపై పోలీసులు సంతృప్తి

03



## ఓటర్ల జాబితాపై అన్నీ అనుమానాలే.. దీనిపై లోక్‌సభలో చర్చ జరగాలి

ఓటర్ల జాబితాపై అన్నీ అనుమానాలే

లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీ డిమాండ్

02



## రిజల్ట్ చెక్ చేసుకున్నారా?

**గ్రూప్-1 ఫలితాలు ప్రకటించిన టీజీపీఎస్సీ**

**మార్చ్ 10(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో 563 గ్రూప్1 ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన మెయిన్స్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈ పరీక్షలో అభ్యర్థులు పొందిన ప్రాథమిక మార్కుల వివరాలను టీజీపీఎస్సీ సోమవారం మధ్యాహ్నం వెల్లడించింది. గతేడాదిలో జరిగిన గ్రూప్1 మెయిన్స్ పరీక్షలకు 21,093 మంది హాజరైన విషయం తెలిసిందే. టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులు తమ టీజీపీఎస్సీ ఐడీ, మెయిన్స్ హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేసి పేపర్ల వారీగా మార్కులను పొందొచ్చు. గతేడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ 1 సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం ఏడు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్ష వాల్యుయేషన్ ప్రక్రియను పూర్తి చేసిన అధికారులు.. మార్కుల వివరాలను తాజాగా అభ్యర్థుల లాగిన్‌లలో అందుబాటులో ఉంచారు. ఈ మార్కులను మార్చి 16 సాయంత్రం 5గంటల వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు మెయిన్స్‌లో సాధించిన మార్కుల షీట్‌లను డౌన్‌లోడ్ చేసుకొని రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తయ్యే వరకు దాచి ఉంచాలని టీజీపీఎస్సీ సూచించింది. మరోవైపు, అభ్యర్థులకు తమ మార్కుల రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించింది. అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో మార్చి 10 నుంచి 24వ తేదీ సాయంత్రం 5గంటల వరకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి మార్కుల రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికోసం కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రీకౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత అభ్యర్థులందరి మొత్తం మార్కులను కమిషన్ వెబ్‌సైట్‌లో ఉంచుతారు.

## చేసిన తప్పులు, అప్పులను ఎన్ని రోజులు
# కప్పిపుచ్చుతారు

మొదటి పేజి తరువాయి

కోల్పోయిన అక్కసుతోనే కేటీఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతేకాక, కేసీఆర్ అసెంబ్లీలో వర్చస్సు చూపే స్థాయిలో లేరని వ్యాఖ్యానించారు. కేటీఆర్‌కు ఎలాంటి భయం లేదన్న వ్యాఖ్యలపై స్పందించిన సీఎం రేవంత్, "క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్ భయపడను అంటున్నారు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ గురించి మాట్లాడటమే అనవసరమని ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై కూడా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ సీఎం రేవంత్, "కిషన్ రెడ్డి నేనే మెట్రో తెచ్చానంటున్నారు. అసలు కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడ ఉంది?" అని ప్రశ్నించారు. తెలంగాణకు నిధులు తెచ్చే ఉంటే, తానే స్వయంగా సన్మానిస్తానని సీఎం స్పష్టం చేశారు.

"కనీసం అఖిలపక్ష సమావేశానికి కూడా కిషన్ రెడ్డి రాలేదు. కేంద్రం నుంచి నిధులు తెస్తే తాము తిరస్కరించమా? రింగ్ రోడ్డు అంటే పూర్తి వలయాకారంలో ఉండాలి. కానీ సగం ఇచ్చి దాన్ని రింగ్ రోడ్డంటూ ఎలా అంటారని?" అంటూ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినా, బీజేపీ నేతలు హాజరుకాలేదని దుయ్యబట్టారు. కేసీఆర్‌పై భయంతోనే కిషన్ రెడ్డి సమావేశానికి రాలేదేమోనని ఎద్దేవా చేశారు.

దేశంలోని అన్ని రాష్ట్రాలను సమానంగా చూడడంలో బీజేపీ వైఫల్యం చెందిందని ఆరోపించిన సీఎం రేవంత్, "బుల్లెట్ ట్రైన్ గుజరాత్‌కు ఇచ్చారు. కానీ తెలంగాణకు ఎందుకు ఇవ్వడం లేదు?" అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ చెల్లించే పన్నులతో పోల్చితే, కేంద్రం నుంచి రాబడే నిధులు ఎంత తక్కువగా ఉన్నాయో ప్రజలకు అర్థమయ్యేలా చర్చకు రావాలని సవాల్ విసిరారు. "కిషన్ రెడ్డికి ధైర్యముంటే ఈ అంశంపై చర్చకు రావాలి. నేను సీఎం భట్టి విక్రమార్క్‌తో సహా చర్చకు సిద్ధమే" అని ప్రకటించారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీకి వెళ్లేందుకు తాను వెనుకాడనని స్పష్టం చేశారు. "ఢిల్లీ వెళ్లడం వల్లనే హైదరాబాద్ అభివృద్ధికి అవసరమైన అనుమతులు రావడానికి సహాయపడింది" అని రేవంత్ అన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీకి కూడా దిగకుండా తప్పించుకున్నది బీఆర్ఎస్ కాదా?" అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు



లాంటి నేతలు రాజకీయంగా తప్పించుకునేందుకు దొంగ దెబ్బ తీశారని విమర్శించారు. మందకృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలను బీజేపీ వ్యాఖ్యలతో పోల్చుతూ, రెండు ఒకటేనని కొట్టిపడేశారు. ఏపీలో వర్గీకరణ సమస్యపై ఏ విధమైన చర్యలు చేపట్టలేదని తిప్పికొట్టారు. SLBC ప్రాజెక్టును గతంలోనే పూర్తి చేసి ఉంటే, కొండపల్లి ఘటనలో ప్రాణనష్టం జరిగేది కాదని రేవంత్ అన్నారు. అంతేకాకుండా, ప్రజల మరణాలను కూడా రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం దురదృష్టకరమని ఆయన ఆక్షేపించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ సంచలన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనాన్ని సృష్టించాయి.

## పోసాని క్వాష్
# పిటిషన్లపై విచారణ..

- విజయవాడ పోలీసులు నమోదు చేసిన కేసులో పీటీ వారెంట్ అమలు చేశాం..
- హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వం..
- ఈ కేసు క్వాష్ చేయాలన్న పోసాని కృష్ణ మురళి పిటిషన్ డిస్మిస్..

**మార్చ్ 10(ప్రజాక్షేత్రం), ఏపీ బ్యూరో:** సినీ నటుడు పోసాని కృష్ణమురళి క్వాష్ పిటిషన్లపై విచారణ సందర్భంగా కీలక ఆదేశాలు జారీ చేసింది ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.. విజయవాడ పోలీసులు నమోదు చేసిన కేసులో పీటీ వారెంట్ అమలు చేశామని కోర్టుకు తెలిపింది రాష్ట్ర ప్రభుత్వం.. దీంతో, ఈ కేసు క్వాష్ చేయాలన్న పోసాని కృష్ణ మురళి పిటిషన్‌ను డిస్మిస్ చేసింది హైకోర్టు.. ఇక, విజయనగరం, గుంటూరు, అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు నమోదు చేసిన కేసుల్లో 34 BNS ప్రకారం నోటీసు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది న్యాయస్థానం.. మరోవైపు, విశాఖపట్నంలో నమోదైన కేసు క్వాష్ చేయాలన్న పోసాని కృష్ణమురళి పిటిషన్ పై విచారణ వచ్చే వారానికి వాయిదా వేసింది హైకోర్టు..

కాగా, పోసాని కృష్ణ మురళికి కడప మొబైల్ కోర్ట్ బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే.. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్‌లో పోసానిపై నమోదైన కేసులో ఆయనకు బెయిల్ మంజూరు చేసింది కోర్టు.. పోసానిపై ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్‌లో గత నెల 24వ తేదీన కేసు నమోదు కాగా.. ఈ కేసులో గత నెల 28వ తేదీన ఓబులవారిపల్లె పోలీసులు పోసాని కృష్ణ మురళిని అరెస్టు చేశారు. 29వ తేదీన రైల్వే కోడూరు కోర్టులో హాజరుపర్చగా.. పోసానికి 14 రోజుల రిమాండ్ విధించింది కోర్టు.. అయితే, కడప మొబైల్ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసినా.. మిగతా కేసుల్లో బెయిల్ రాకపోవడంతో.. ఆయన జైలులోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.. ఇక, పోసాని బెయిల్ పిటిషన్‌పై ఈ రోజు కర్నూలు జేఎఫ్‌సీఎం కోర్టు విచారణ చేపట్టనుంది.. మరోవైపు, పోసాని కస్టడీ పిటిషన్ పై ఇప్పటికే తీర్పు రిజర్వు చేసింది కోర్టు.. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌ను గతంలో దూషించారనే ఫిర్యాదు మేరకు ఆదోని త్రీ టౌన్ లో కేసు నమోదు అయిన విషయ విదితమే కాగా.. పోసానిని అరెస్ట్ చేసి విచారించిన తర్వాత కోర్టులో ప్రవేశపెట్టి.. ఆ తర్వాత కర్నూలు జైలుకు తరలించారు.. ఇప్పటికే ఆయన పలు పీఎస్‌లు.. జైలులు చుట్టివచ్చిన విషయం విదితమే..

## ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

- గురుకులాల్లో వరుస మరణాలు – చీకటి అధ్యాయం
- విద్యార్థుల తల్లిదండ్రుల దుఃఖానికి స్పందించని ప్రభుత్వం
- పూర్తిగా విఫలమైన ముఖ్యమంత్రి – కేటీఆర్ విమర్శలు



**మార్చ్ 10(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** కాంగ్రెస్ ప్రభుత్వ 14 నెలల పాలనలో రాష్ట్రంలోని గురుకులాల్లో 83 మంది విద్యార్థుల మరణం భారతదేశ చరిత్రలో ఓ చీకటి అధ్యాయంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ రోజు తెల్లవారుజామున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ నియోజకవర్గం, ఇచ్చోడ మండలంలో ఓ 9వ తరగతి విద్యార్థి నిద్రలోనే మృతి చెందడం కలకలం రేపింది. ఈ ఘటనపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. "గురుకులాల్లో విద్యార్థుల మరణ ఘోషను నిలువరించలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనీస మానవత్వం కూడా లేదని స్పష్టమైంది. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల కారణంగా ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని లాలిత్య అనుమానాస్పద స్థితిలో మరణించడం తీవ్రమైన విషాదం. కన్నుముందే పతనమైన తన కూతురిని చూసి శోకసంద్రంలో మునిగిన తల్లిదండ్రులను ఓదార్చాల్సింది పోయి, బాధిత తండ్రిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం దారుణమైన చర్య. రోజురోజుకు ప్రజల నమ్మకాన్ని కోల్పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, కనికరం లేకుండా ప్రవర్తిస్తోంది. ఈ అన్యాయానికి విద్యాశాఖ మంత్రిగా వైఫల్యాన్ని చాటుకున్న ముఖ్యమంత్రి, హోంమంత్రిగా పూర్తిగా విఫలమై బాధ్యత వహించాల్సిన స్థితికి చేరుకున్నాడు," అని కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## ప్రాణాలను అడ్డుపెట్టి
# భూములను కాపాడుకుంటాం

- గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు బాధిత రైతుల ఆందోళన
- పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం
- పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్

**మార్చ్ 10(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** తమ భూముల్లో రోడ్డు పనులు చేపడితే ప్రాణాలు ఫణంగా పెట్టైనా సరే మా భూములు కాపాడుకుంటామని రంగారెడ్డి జిల్లా రావిర్యాల, కొంగరకుర్దూ గ్రామాలకు చెందిన గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు బాధిత రైతులు స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం నాడు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. రావిర్యాల, కొంగరకుర్దూ గ్రామాల్లోని సర్వేనెంబర్ 13 గల పట్టా భూముల్లో పలువురు రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. అయితే ఈ భూముల్లో 300 ఫీట్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్డు వేసేందుకు ప్రభుత్వం సర్వే చేసింది. అయితే తమకు ఎలాంటి హామీలు ఇవ్వకుండా.. తమ భూమిలో రోడ్డు పనులు చేపట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి, కూరగాయల పొలాల్లోకి తమ అనుమతి లేకుండా రావడం ఏంటని నిలదీశామని.. కానీ తమను తమ పొలాల్లో నుంచే బయటకు గెంటేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా భూమిని లాక్కోవడం ఏంటని మండిపడ్డారు. ఈ క్రమంలోనే ఆవేదన చెందిన రైతులు సోమవారం నాడు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించారు. అయితే అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని రైతన్నలు స్పష్టం చేశారు. లేనిపక్షంలో ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. తమకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించకుండా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చేపడుతున్న రోడ్డు పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.



## ఓటర్ల జాబితాపై అన్ని అనుమానాలే..
# దీనిపై లోక్‌సభలో చర్చ జరగాలి

- ఓటర్ల జాబితాపై అన్ని అనుమానాలే
- దీనిపై లోక్‌సభలో చర్చ జరగాలి
- లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీ డిమాండ్



**మార్చ్ 10(ప్రజాక్షేత్రం), నేషనల్ బ్యూరో:** దేశ వ్యాప్తంగా ఓటర్ల జాబితాపై ప్రతిపక్షాలతో పాటు దేశ ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. సోమవారం రెండో విడత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సమస్యను సభలో లేవనెత్తారు. ఈ అంశంపై సభలో చర్చ జరగాలని డిమాండ్ చేశారు.

ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. దీనిపై ప్రతిపక్షం చర్చ నిర్వహించాలని కోరుకుంటుందని తెలిపారు. మహారాష్ట్రతో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న ఓటర్ల జాబితాపై చర్చ జరగాలన్నారు. మొత్తం ఓటర్ల జాబితాపై చర్చ చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. గతేడాది హర్యానాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ ఆరోపించింది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేసింది. అనంతరం మహారాష్ట్రలో జరిగిన ఎన్నికలపై కూడా తీవ్ర ఆరోపణలు చేసింది. ఇటీవల పదవీ విరమణ చేసిన మాజీ కేంద్ర ఎన్నికల కమిషన్ రాజీవ్ కుమార్‌పై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. తాజాగా ఇదే అంశంపై లోక్‌సభలో చర్చ చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సోమవారం (మార్చి10) నుంచి రెండో విడత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. తొలి విడత బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభమై.. ఫిబ్రవరి 13న ముగిశాయి. ఇక ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇక సోమవారం నుంచి రెండో విడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి.

## నామినేషన్ దాఖలు చేసిన
# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు..

- నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు
- నామినేషన్ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- కాంగ్రెస్ కు మద్దతు పలికిన ఎంఐఎం



**మార్చ్ 10(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాల కోసం నామినేషన్లు దాఖలు చేయగా.. ఇందులో కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు అభ్యర్థులు, బీఆర్ఎస్ (BRS) నుంచి ఒక అభ్యర్థి పోటీ చేస్తున్నారు. ఇందులో కాంగ్రెస్ నుండి అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి, సీపీఐ అభ్యర్థి నెల్లికంటి సత్యం అభ్యర్థులు నయోమిఇన్టిన్ దాఖలు చేసారు. ఇక ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ (PCC) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ (CPI) నేతలు హాజరయ్యారు. అలాగే ఈ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు పలికింది ఎంఐఎం పార్టీ. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లకు మద్దతుగా ఎంఐఎం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి నలుగురు, బీఆర్ఎస్ నుంచి ఒక అభ్యర్థి మాత్రమే పోటీలో ఉండటంతో ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగే అవకాశం కనిపిస్తోంది. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయ కేతనం ఎగరేసిన సంగతి తెలిసిందే.

## జీహెచ్ఎంసీ అధికారులకు తలసాని హెచ్చరిక

- ఫుట్‌పాత్ వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయొద్దు
- షాపుల అద్దె పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**మార్చ్ 10(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** ఫుట్‌పాత్ వ్యాపారులను ఎట్టి పరిస్థితుల్లో అధికారులు ఇబ్బంది పెట్టవద్దని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. లేదంటే వారి ఆగ్రహానికి గురికాక తప్పదని అధికారులను హెచ్చరించారు. రాంగోపాల్‌పేట, నల్లగుట్ట తదితర ప్రాంతాలకు చెందిన ఫుట్‌పాత్ వ్యాపారులు, జీహెచ్ఎంసీ షాపుల్లో వ్యాపారాలు చేసుకుంటున్న వారు సోమవారం నాడు వెస్ట్ మారేడ్‌పల్లిలోని కార్యాలయంలో తలసానిని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి అక్కడే వ్యాపారం చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని, ఇప్పుడు అద్దెలు పెంచుతామని అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. పేద వర్గాలకు చెందిన ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో ఎన్నో సంవత్సరాల నుంచి ఫుట్‌పాత్‌లపై , తోపుడు బండ్లపై చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని తలసాని తెలిపారు. వారికి జీవనాధారం లేకుండా చేసి వారి కుటుంబాలను రోడ్ల పాలు చేస్తారా? అని ప్రశ్నించారు. ట్రాఫిక్ కు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి తప్ప.. అసలు వ్యాపారాలే చేసుకోకుండా ప్రయత్నించడం తగదని సూచించారు. అసలే వ్యాపారం జరగక ఇబ్బందులు పడుతున్న సమయంలో జీహెచ్ఎంసీ అధికారులు షాపుల అద్దెలను పెంచాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జీహెచ్ఎంసీ షాపుల అద్దెలను పెంచాలని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదించారని తెలిపారు. కానీ పేద వర్గాలను దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం అద్దె పెంపు ప్రతిపాదనలను తిరస్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత షాపుల అద్దెలను ఒక్కసారిగా మూడు రెట్లు పెంచిందని, ఇది పేదలకు ఆర్థికంగా ఎంతో భారం అని పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు తమ వైఖరిని మార్చుకోకపోతే వ్యాపారులకు మద్దతుగా ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు.



## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎమ్మెల్సీ విమర్శలు

- తెలంగాణ ఉద్యమంలో ఎలాంటి పాత్ర లేని వ్యక్తి రేవంత్ రెడ్డి
- గడిచిన 15 నెలల్లో 1,52,918 కోట్ల అప్పు తీసుకొచ్చారు.
- కేసీఆర్ తెచ్చిన అప్పులకు పూర్తి లెక్కలు చెబుతాము.
- ప్రతిపక్ష నేతలు లక్షా 50 వేల కోట్ల అప్పులకు లెక్క చెప్పగలరా?

**మార్చ్ 10(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర సమస్యలకు సంబంధించి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత. ఇందులో భాగంగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పై, అలాగే ఇతర సమస్యలపై ఆమె విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్రం సాధన కోసం భారత రాష్ట్ర సమితి (BRS) పార్టీ పేగులు తెగేలా పోరాడిందని, అప్పటి కష్టం మరువలేనిదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కొన్ని సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ఆ పోరాటంలో కొంతమందికి మాత్రం ఎలాంటి పాత్రా లేదని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎలాంటి పాత్ర లేని వ్యక్తి రేవంత్ రెడ్డి అని కవిత ధ్వజమెత్తారు. ఉద్యమ సమయంలో ఉద్యమ కారులపై గన్నులు ఎక్కించిన వ్యక్తి కూడా రేవంత్ రెడ్డేనని ఆరోపించారు. రేవంత్ రెడ్డి వంటి వ్యక్తి ఇప్పుడు తెలంగాణ ప్రజల తరపున మాట్లాడటం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేదని చెప్పారని, ఈ వ్యాఖ్యలు రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసినట్లు కవిత అభిప్రాయపడ్డారు. దేశ వ్యాప్తంగా తెలంగాణ ఆర్థిక పరిస్థితి పై చర్చ జరుగుతోందని, రాష్ట్రానికి వచ్చే ఆదాయం రూ. 18,800 కోట్లు ఉంటుందని ఆమె తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) లెక్కల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ప్రతి నెల రూ. 3,000 కోట్లు ఖర్చు చేస్తున్నదని.. కానీ, జాతీయ మీడియా మాత్రం ఈ ఖర్చు రూ. 500 కోట్లు మాత్రమేనని తప్పుగా చెబుతోందని కవిత విమర్శించారు. గడిచిన 15 నెలల్లో 1,52,918 కోట్ల అప్పు తీసుకొచ్చారని, ఆ డబ్బులు ఎటు పోయాయో ప్రజలకు వివరించాలని కవిత డిమాండ్ చేశారు. కేసీఆర్ తెచ్చిన అప్పులకు పూర్తి లెక్కలు చెబుతామంటూ ఆమె స్పష్టం చేశారు. కానీ ప్రతిపక్ష నేతలు లక్షా 50 వేల కోట్ల అప్పులకు లెక్క చెప్పగలరా అని ప్రశ్నించారు.

## దుప్పల్లి లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వలిగొండ,మార్చి 10(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని దుప్పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, చదువుకున్న 2006_07 బ్యాచ్ కు సంబంధించిన వారు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి గౌరవించారు.నాటి మధుర జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నామినేషన్ దాఖలు చేసిన
# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు..

- నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు
- నామినేషన్ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- కాంగ్రెస్ కు మద్దతు పలికిన ఎంఐఎం

**మార్చ్ 10(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాల కోసం నామినేషన్లు దాఖలు చేయగా.. ఇందులో కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు అభ్యర్థులు, బీఆర్ఎస్ (BRS) నుంచి ఒక అభ్యర్థి పోటీ చేస్తున్నారు. ఇందులో కాంగ్రెస్ నుండి అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి, సీపీఐ అభ్యర్థి నెల్లికంటి సత్యం అభ్యర్థులు నయోమిఇన్టిన్ దాఖలు చేసారు. ఇక ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ (PCC) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ (CPI) నేతలు హాజరయ్యారు. అలాగే ఈ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు పలికింది ఎంఐఎం పార్టీ. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లకు మద్దతుగా ఎంఐఎం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి నలుగురు, బీఆర్ఎస్ నుంచి ఒక అభ్యర్థి మాత్రమే పోటీలో ఉండటంతో ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగే అవకాశం కనిపిస్తోంది. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయ కేతనం ఎగరేసిన సంగతి తెలిసిందే.



ప్రజాక్షేత్రం
తెలుగు దినపత్రిక
11.03.2025
మంగళవారం | హైదరాబాద్

# బీసీల డిమాండ్స్ సాధన కోసం మార్చి 12,13 తేదీల్లో చలో ఢిల్లీ




- చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ
- విశాఖ ఉమ్మడి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు బోగి రమణ

**విశాఖపట్నం,మార్చి 10(ప్రజాక్షేత్రం):**బీసీల న్యాయమైన డిమాండ్స్ సాధన కోసం తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విశాఖ ఉమ్మడి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు బోగి రమణ చెప్పారు.జాతీయ బి.సి. సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ బి.సి. సంఘం సంయుక్త ఆధ్వర్యలో బీసిల డిమాండ్స్ కోసం ఈ నెల 12, 13 తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్టు ప్రకటించారు.డాబాగార్డెన్స్ లోని విజేఎఫ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో చలో ఢిల్లీ పోస్టర్ ను బీసీ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు.ఓబీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని,బీసీ మహిళల కు రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు పెట్టాలన్నారు.కేంద్రంలో ఓబీసీలకు మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలన్నారు.బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు లో రిజర్వేషన్ కల్పించాలని కోరారు.ప్రధాని నరేంద్ర మోడీ బీసీలకు పెద్ద పీట వేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ బీసీల పట్ల వారి డిమాండ్స్ పట్ల సానుకూలంగా వున్నారన్నారు.బీసీ ఉద్యమ నేత పితాని ప్రసాద్ మాట్లాడుతూ బీసీ డిమాండ్స్ పై న్యూఢిల్లీలో సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు మార్చి 12న ఢిల్లీలోని ఆంధ్రా భవన్లో బీసీ మేధావుల రౌండ్ టేబుల్ సమావేశం,రెండో రోజున బీసీ మహిళా రిజర్వేషన్ బిల్లు పై సదస్సు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు వీటితో పాటు బీసీ జనగణన,చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించాలని బీసీలకు క్రిమి లేయర్ విధానాన్ని రద్దు చేయాలి విజ్ఞప్తి చేశారు.ఏఐసీసీ సభ్యులు జి ఎ నారాయణరావు మాట్లాడుతూ బోగి రమణ బీసీ సమస్యల పై రాజీ లేని పోరాటం చేస్తున్నారని కొనియాడారు.చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. ఆర్థికాభివృద్ధి సాధించి నప్పుడే బీసీలు అభివృద్ధి సాధించినట్టు అని పేర్కొన్నారు.బీసీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నా బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదన్నారు. బీసీల ఆశలు,అశయాలు అక్కడే చచ్చిపోతు న్నాయిని ఆవేదన వ్యక్తం చేశారు.వీటికి పరిష్కారం చూపాలన్నారు. మీడియా సమావేశం లో వావిలపల్లి శ్యామ్ సుందర్ నాయుడు,రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రక్షక భటులకు ఘన సన్మానం

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు.
- మహిళ పోలీసులను సన్మానించిన బీఎంఆర్



**తాండూరు మార్చి 10(ప్రజాక్షేత్రం)** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మహిళా పోలీసులను శాలువా పూలదండలతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. మాట్లాడుతూ... స్త్రీ లేకపోతే జననం లేదు స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే ఈ సృష్టిలో జీవమే లేదని స్పష్టం చేశారు. ఆమె కనులు తెరిచిన మరుక్షణం నుంచి.. బంధం కోసం బాధ్యత కోసం కుటుంబం కోసం అందరిని కనుపాపల తలచి ఆత్మీయత పంచి.. తమ కుటుంబం కోసం అహర్నిశలు కష్టపడి తన ఇంటిని నందనవనం చేసేదే స్త్రీమూర్తి అని మహిళల సేవలను కొనియాడారు. ఈ నేపథ్యంలో మహిళలందరూ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని సూచించారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో పనిచేస్తున్న మహిళా పోలీసులందరూ ఆత్మవిశ్వాసంతో ధైర్యంతో తమను తాము రక్షించుకుంటూ సమాజానికి మీ వంతు సేవలు అందించాలని హితవు పలికారు. అదేవిధంగా మహిళలు ఇంకా అన్ని రంగాలలో పురుషులతో పాటు ముందడుగు వేయాలని ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ఈ మేరకు మహిళా పోలీసులను ఉద్దేశించి భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలను అధిరోహించాలని, మహిళా పోలీస్ సేవలో సమాజానికి స్ఫూర్తిదాయకమని మహిళా పోలీసులు అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ అయేషా, ముంతాజ్, వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో అన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు నియామకాలు నిలిపివేయాలి..

**మాదిగల సహాయాన్ని పరీక్షించవద్దు..**
**ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ..**

**షాద్ నగర్ మార్చి 10(ప్రజాక్షేత్రం):**పట్టణంలో మండలం పరిషత్ కార్యాలయం ఆవరణలో మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్, ఆధ్వర్యంలో నిరావధిక దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ ఫరూఖ్ నగర్ మండల ఇంచార్జీ నాగా భూషణ్ మాదిగ అధ్యక్షతన నిరావధిక దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంట నోళ్ళ నరసింహ మాదిగ పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సుప్రీంకోర్టు ద్వారా ఆగస్టు ఒకటో తారీఖున తీర్పు రాష్ట్రాలకు అధికారం ఇస్తూ వర్గీకరించమని తీర్పు ఇవ్వడం జరిగింది. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి. మాజీ జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదిక ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్లు ఏబీసీలు గా వర్గీకరిస్తూ కొన్ని లోపాలతో నివేదిక ఇవ్వడం జరిగింది. వాటిని సవరించమని మహాజన నేత మందకృష్ణ మాదిగ గారు కోరగా మార్చి 10 వరకు గడువు ఇచ్చింది. కాని ఇవేవీ పూర్తి చేయకుండా రాష్ట్రంలో గ్రూప్ 1, గ్రూప్ 2,గ్రూప్ 3, మరియు ఇతర డిపార్ట్మెంట్లలో ఉద్యోగ నియామకాల ను నోటిఫికేషన్లు చేపట్టడం వల్ల మాదిగ, మాదిగ ఉపకులకు అన్యాయం జరుగుతుందని. కావున వెంటనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. దీక్షా శిబిరంలో పాల్గొన్నవారు బొబ్బిలి పాండు, మాదిగ, చెన్నగాళ్ళ శ్రవణ్ కుమార్ మాదిగ, మామిళ్ళపల్లి శ్రీనివాస మాదిగ, జాంగారి జంగయ్య మాదిగ, సురేష్ మాదిగ, చెరుకు పల్లి శ్రీను మాదిగ, దసరత్ మాదిగ, ప్రేమ్ కుమార్ మాదిగ, కర్రోళ్ల శివకుమార్ మాదిగ, మధు మాదిగ, నర్సింలు, బాలరాజు మాదిగ, ప్రేమ్ రాజ్ మాదిగ, కృష్ణయ్య మాదిగ, పవన్ కుమార్ మాదిగ, తుప్పుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# 7 ఏళ్ల పోరాటం.. కోర్టు తీర్పుపై గర్వంగా ఉన్నాం

- 7 ఏళ్ల పాటు కొనసాగిన దర్యాప్తు
- 67 మంది సాక్షుల స్టేట్మెంట్ నమోదు
- హత్య వెనుక భారీ సుపారి డీల్

**తెలంగాణ బ్యూరో,మార్చి 10(ప్రజాక్షేత్రం):** కోర్టు తీర్పుపై పోలీసులు సంతృప్తిప్రణయ్ పరువు హత్య కేసులో కోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో, ఈ కేసును దర్యాప్తు చేసిన నల్గొండ జిల్లా మాజీ ఎస్పీ ఏవీ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎనిమిది మంది నిందితులకు కోర్టు శిక్ష విధించడంతో, తాము చేసిన దర్యాప్తుపై గర్వంగా ఉన్నామని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగిందని అన్నారు. 2018లో సంచలనం సృష్టించిన ప్రణయ్ పరువు హత్య కేసులో దర్యాప్తును అత్యంత కట్టుదిట్టంగా నిర్వహించామని రంగనాథ్ తెలిపారు. దాదాపు ఏడు సంవత్సరాలపాటు దర్యాప్తు చేసి, కేసును ఛాలెంజ్ గా తీసుకుని నిందితులకు శిక్ష పడేలా చేసామని ఆయన వెల్లడించారు. ఈ కేసులో సీసీ ఫుటేజ్, టెక్నాలజీ ఎనలసిస్, హ్యూమన్ ఇన్వెస్టిగేషన్ ద్వారా అన్ని ఆధారాలను సేకరించామని, 9 నెలలపాటు శ్రమించి 1,600 పేజీల ఛార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు.

కేసు విచారణలో భాగంగా 67 మంది సాక్షులను విచారించి, వారి స్టేట్‌మెంట్లను రికార్డ్ చేసినట్లు చెప్పారు. కోర్టులో ఈ స్టేట్‌మెంట్లన్నీ చాలా కీలకంగా మారాయని, దర్యాప్తు పకడ్బందీగా సాగినట్లు తెలిపారు. ఈ కేసులో సాక్షాలు దొరకకపోయినా, సీసీ ఫుటేజ్ ద్వారా దృఢమైన ఆధారాలు సేకరించినట్లు రంగనాథ్ చెప్పారు. ప్రత్యేక పోలీస్ బృందాలు ఒకే లక్ష్యంతో పని చేసి, నిందితులు తప్పించుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసినా వెంటాడి పట్టుకున్నట్లు వివరించారు.

హత్యకు ప్రధాన సూత్రధారి మారుతీరావు, కూతురు అమృత తన ప్రేమ వివాహం చేసుకోవడంతో, తన పరువు పోయిందనే ఆగ్రహంతో కోట్ల రూపాయల సుపారితో హత్య చేయించాడని రంగనాథ్ వెల్లడించారు. కేసులో ప్రధాన నిందితులుగా అక్బర్ అలీ, భారీ, అస్గరలి కీలకంగా ఉన్నారని, వీరిని పట్టుకుని విచారించామని తెలిపారు. హత్య అనంతరం నిందితులు ట్రైన్‌లో పారిపోడానికి ప్రయత్నించగా, మన పోలీస్ బృందాలు వెంటాడి పట్టుకున్నాయని పేర్కొన్నారు.


ఈ కేసులో అనేక ఆరోపణలు ఎదుర్కొన్నామని, కానీ న్యాయాన్ని సాధించే దిశగా పకడ్బందీగా దర్యాప్తు చేశామని, ఈ రోజు కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని ఏవీ రంగనాథ్ అన్నారు. భవిష్యత్తులో హానర్ కిల్లింగ్ చేసినా శిక్ష తప్పదని ఈ కేసు రుజువు చేసిందని ఆయన వ్యాఖ్యానించారు.




# పుష్ప టీమ్ కు మరో షాక్.. హైకోర్టులో ఇంకో పిటిషన్

- పుష్ప టీమ్ కు బిగ్ షాక్.. కోర్టు కేసులతో ఇబ్బందుల్లో
- పుష్పరాజ్ యూనిట్.. పుష్ప టీమ్ పై హైకోర్టులో
- మరో పిటిషన్ దాఖలు..

**తెలంగాణ బ్యూరో,మార్చి 10(ప్రజాక్షేత్రం):** పుష్ప టీమ్ కు మరో షాక్ తగిలింది. ఇప్పటికే వరుస ఘటనలు, కోర్టు కేసులతో ఉక్కిరి బిక్కిరి అవుతోంది పుష్పరాజ్ యూనిట్. ఇలాంటి టైమ్ లో హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు అయింది. పుష్ప 2 సినిమాకు వచ్చిన లాభాలను జానపద కళాకారుల పింఛన్ కోసం కేటాయించాలంటూ లాయర్ నరసింహారావు హైకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం కింద పిల్ వేశారు. పుష్ప 2 టీమ్ కు భారీగా లాభాలు వచ్చాయని.. ఆ విషయాన్ని మూవీ నిర్మాతలే స్వయంగా ప్రకటించినట్టు ఆయన కోర్టుకు వివరించారు. వాస్తవానికి పుష్ప సినిమాకు ఇంత లాభాలు రావడానికి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన బెన్ ఫిట్ షోలు, టికెట్ ధరల పెంపు కారణం అన్నారు. ప్రభుత్వ సహకారంతోనే ఇంత లాభాలు వచ్చాయి కాబట్టి ఆ లాభాలను సుప్రీంకోర్టు రూల్స్ ప్రకారం జానపద కళాకారుల పింఛన్ కోసం మళ్లించాలన్నారు. తెలంగాణ హోం శాఖ ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చి మరీ పర్మిషన్ ఇచ్చిందని.. కాబట్టి ఆ లాభాల్లో వాటాలను పొందే హక్కు జానపద కళాకారులకు ఉందని నరసింహారావు చెప్పుకొచ్చారు. అయితే లాభాల విషయం ఎప్పుడో అయిపోయిందిగా అని కోర్టు ప్రశ్నించగా.. దాని కోసమే ఇప్పుడు పిల్ వేసినట్టు నరసింహారావు చెప్పారు. దీనికి సంబంధించిన పూర్తి కాపీలను సబ్మిట్ చేయాలంటూ కోర్టు రెండు వారాల దాకా విచారణ వాయిదా వేసింది. ఈ విషయం ఇప్పుడు టాలీవుడ్ లో హాట్ టాపిక్ అవుతోంది. ఎందుకంటే పుష్ప2 టీమ్ మొన్నటి దాకా సంధ్య థియేటర్ ఘటనతో ఉక్కిరి బిక్కిరి అయింది. ఆ ఘటన నుంచి పూర్తిగా బయట పడనే లేదు. ఆ తొక్కిసలాటలో గాయపడ్డ శ్రీతేజ్ ఇంకా హాస్పిటల్ లోనే ఉన్నాడు. కానీ సోషల్ మీడియాలో, ఇటు మెయిన్ స్ట్రీమ్ మీడియాలో ఇప్పుడిప్పుడే పుష్ప2 గురించి చర్చ జరగడం ఆగిపోతోంది. ఇలాంటి టైమ్ లో వాటాల గురించి పిల్ వేయడంతో మళ్లీ పుష్ప2 గురించి మళ్లీ చర్చ మొదలవుతోంది. మరి దీనిపై పుష్ప ప్రొడ్యూసర్లు ఏమైనా స్పందిస్తారో లేదో అనేది చూడాలి.




# జగత్తు సృష్టిలోనే గొప్ప సృష్టి మహిళ

- ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలు ఉంటారు.
- మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణించాలి.
- మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట.
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.



**తాండూరు మార్చి10(ప్రజాక్షేత్రం)** : జగత్తు సృష్టిలోనే గొప్ప సృష్టి మహిళా అని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్వీఆర్ గార్డెన్స్ లో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో గల మహిళ ప్రజాప్రతినిధులు, ఐసీడీఎస్, ఐకేపీ, పోలీస్, ఫారెస్ట్, ఆర్టీసీ,విద్య, వైద్యం, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉద్యోగస్థులు పాల్గొనడం జరిగింది. కాగా నియోజకవర్గ పరిధిలో ఉన్న మహిళ ఉద్యోగస్థులందరిని ఒక దగ్గరికి తీసుకొచ్చి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి మహిళలు అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ..గతంలో మహిళలు అంటే వంటింటికే పరిమితం అనే నానుడి నుండి, నేడు అవకాశాలు రావాలి కానీ, భూమ్మీదే కాదు... ఆకాశం, సముద్రంలో కూడా సత్తా చాటేందుకు నేటి మహిళలు సిద్ధమవుతున్నారు.ఎక్కడైతే మహిళలు గౌరవించబడుతారో అక్కడ దేవతలు కొలువైతారని అన్నారు.నింగి, నేల అనే తేడా లేకుండా అన్ని రంగాల్లో పురుషుల కంటే ఎక్కువే రాణిస్తూ, ఈ దేశం సాధించే ప్రగతిలో, విజయంలో తమ వంతు పాత్ర పోషించడంలో మహిళలు ఉన్నారు.మహిళలకు అవకాశం కల్పిస్తే అద్భుతాలు సృష్టితారనే నమ్మకంతోనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు.ప్రభుత్వం ఏర్పాటు అయిన సంవత్సరంలోనే మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల నిర్వహణ బాధ్యత అప్పగించడం జరిగింది.ఇందిరా మహిళా శక్తి" ద్వారా స్వయం సహాయక సంఘాలకు తొలి విడతగా 150 బస్సులను అద్దెకు ఇచ్చే వినూత్న కార్యక్రమాన్ని "ప్రపంచ మహిళా దినోత్సవం" రోజున అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని, రాష్ట్ర ప్రతిష్ఠను దశదిశలా వ్యాప్తిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు.అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి, రాష్ట్ర ప్రతిష్ఠను దశదిశలా వ్యాప్తిచేయాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.అనంతరం కార్యక్రమానికి హాజరైన మహిళలకు శాలువా మెమెంటో తో సత్కరించి మహిళలందరికీ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**దమ్మపేట మార్చ్ 10(ప్రజాక్షేత్రం):**అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోమవారం అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా దమ్మపేట మండల కేంద్రంలో అత్తులూరి పాపారావు ఇటీవలే మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రంగు గాంధీ గారి కోడలు ఇటీవలే కరెంట్ షాక్ తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. అనంతరం అప్పారావుపేట గ్రామం లో బుద్దా వెంకన్న గారు ఇటీవలే మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్, మాజీ వైస్ ఎంపిపి దారా మల్లికార్జున రావు, అబ్దుల్ జిన్నా, ఉయ్యాల లక్ష్మి నారాయణ, విష్ణు తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఆర్బిఓఎల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**తాండూరు మార్చి 10(ప్రజాక్షేత్రం):**ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అంటూ సోదరుడు శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు. కాగా నిత్యం ప్రజల్లో ఉంటూ పేద ప్రజల కష్టాలను తెలుసుకొని తన వంతు సహకారం అందిస్తున్న శ్రీనివాస్ రెడ్డికి భగవంతుడు మంచి ఆయురారోగ్యాలను, సిరి సంపదలను కలిగించాలని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శోభ రాణి, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సుమిత్ర రాథోడ్, తాండూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల నీరజ, తదితరులు పాల్గొన్నారు.

# చిల్డ్ బీరులో చెత్త.. కంగుతిన్న కస్టమర్..

**అసలే భగ భగ మండే ఎండలు తట్టుకోలేక కాస్త ఊరటగా**

**మానకొండూరు మార్చి 10(ప్రజాక్షేత్రం):**అసలే భగ భగ మండే ఎండలు తట్టుకోలేక కాస్త ఊరటగా ఉంటుందని చేసేదేమిలేక కాసేపు చల్లగా ఓ పట్టు పట్టేదాం అనుకోని మద్యం ప్రియులు వైన్స్ వైపు చూస్తున్నారు. కడుపులో చల్లగా ఉండటానికి కాస్త ఓ బీరు తాగుతారు. బీరు తాగడానికి వైన్స్ లో బీరు సీసా కొనుక్కొని చల్లగా తాగేద్దాం అని ఓపెన్ చేయగా సీసాలో వారికి నాచుతో ఉన్న చెత్త కనిపించడంతో ఒక్కసారిగా కంగుతిన్నారు. అది తాగిన వారి పరిస్థితి ఎలా ఉండేదోనని భయాందోళన చెందుతున్నారు.ఇలాంటి సంఘటనలు ఎన్నిసార్లు వచ్చిన మద్యం ప్రియులకు మాత్రం మద్యం సేవించడంలో అధికారులు ఎవరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం గమనార్హం. వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల కేంద్రంలోని వైన్స్ లో బీరు తీసుకొని ఓ డాబా లో కూర్చున్న మద్యం ప్రియులకు బీరు సీసాలో నాచు లాంటి చెత్త కనిపించడం తో ఒక్కసారిగా కంగు తిన్న సంఘటన ఎదురైంది.మద్యం ప్రియులు అ బీర్ బాటిల్ తీసుకొని వైన్స్ కు వెళ్లి ఇదేంటని వారిని ప్రశ్నించగా మేము ఏమైనా తయారు చేస్తున్నామా..? అంటు నిర్లక్ష్యపు సమాధానం చెప్పిన వైన్స్ సిబ్బంది.అనంతరం చేసేదేమిలేక మరో బీరు బాటిల్ తీసుకుని వెళ్లిన కస్టమర్. పొద్దున పూత కాబట్టి సీసాలో ఇలాంటివి కనబడింది.. చీకటైతే పరిస్థితి ఎలా ఉండేదో అంటూ మద్యం ప్రియులు జంకుతున్నారు. బీర్ బాటిల్ లో చెత్త,పురుగులు,కప్పలు,బల్లులు వంటివి రావడం తరచూ జరుగుతుంది.ఇలాంటి సంఘటనలు వేరు వేరు చోట్ల వరుసగా జరుగుతున్న క్రమంలో మద్యం ప్రియులు ఆందోళన చెందుతున్నారు.అలాగే ఫుడ్ సేఫ్టీ అధికారుల తరహాలో ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా డిస్టిలరీస్ లో చెప్పట్టిన నాణ్యతా ప్రమాణాలు పాటించని డిస్టిలరీస్ పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.




# శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి**



**జగదేవపూర్మార్చి 10(ప్రజాక్షేత్రం):** ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం గోడౌన్ జగదేవపూర్ నందు యాసంగిలో శనగల కొనుగోలు కేంద్రాన్ని గజ్వేల్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ నరేంద్ర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగదేవపూర్ మండలంలో ఈ యసంగిలో 235 ఎకరాలలో సాగు చేయడం జరిగిందని, ఈ కొనుగోలు కేంద్రం ద్వారా మద్దతు ధర 5,650 క్వింటాలకు చెల్లించడం జరుగుతుందన్నారు. కావున రైతులు ఈ అవకాశాన్ని చేసుకోవాలి సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పీఎసిఎస్ చైర్మన్ ఇంద్ర సేనారెడ్డి, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, నాయకులు ప్రజా ప్రతినిధులు, రైతులకు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ భూముల్లో యదేచ్ఛగా మట్టి తవ్వకాలు

**ఆదివాసి భూములను ఫారెస్ట్ భూముల్ని నాశనం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆదివాసుల డిమాండ్**



**కొత్తగూడ,మార్చి10, (ప్రజాక్షేత్రం):** కొత్తగూడ మండలం చిలకమ్మ నగర్ గ్రామంలో మట్టి దొంగలు కొందరు ఫారెస్ట్ అధికారుల అండదండలతో అక్రమార్కులు మితిమీరుతున్నారు.ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఫారెస్ట్ అధికారుల కనుసైగల్లో అక్రమంగా జెసిపి సహాయంతో కొత్తగూడ కు చెందిన ఫారెస్ట్ భూములను ఆదివాసులు సాగు చేసుకుంటున్నా పోడు భూములను ఆదివాసులు వ్యవసాయం చేసుకోకుండా అడ్డుపడుతూ కొందరు మొరం దందా కొనసాగిస్తూ ఉన్నారు పోడు ఫారెస్ట్ భూములను సర్వనాశనం చేస్తున్నారని ఆదివాసులు వాపోతున్నారు. ఫారెస్ట్ అధికారులు ఆదివాసులకు ఇచ్చిన భూములను పనికిరాకుండా చేస్తున్నరు మరియు ఫారెస్ట్ భూముల్లో ఉన్న పెద్ద పెద్ద వృక్షాలను జెసిబి సహాయంతో తొలగించి ప్రకృతి వనాన్ని నాశనం చేసి మట్టిని సొమ్ము చేసుకుంటున్నారు.ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఫారెస్ట్ భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై ఫారెస్ట్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఏలూరు జిల్లాలో రోడ్డుప్రమాదం

**ఏలూరు జిల్లా మార్చ్ 10 (ప్రజాక్షేత్రం):**ఏలూరు ఆశ్రమం ఆస్పత్రి సమీపంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పలువురికి గాయాలు, ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు. ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థ సారధి జిల్లా ఎస్పీ, ఇతర అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్న మంత్రి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు ఆదేశించారు.




## ఆంధ్ర న్యూస్ తెలుగు డైలీ బెస్ట్ న్యూస్ రిపోర్టర్ అవార్డుల ప్రధానోత్సవం




**విశాఖపట్నం,మార్చి 10(ప్రజాక్షేత్రం):**ఆంధ్రన్యూస్ తెలుగు డైలీ బెస్ట్ న్యూస్ రిపోర్టర్ అవార్డుల ప్రధానోత్సవం లో భాగంగా బెస్ట్ రిపోర్టర్ అవార్డును హరీష్ అందుకున్నారు. అన్నవరం దేవస్థానంలో జరిగిన ఈ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఈ అవార్డును ఆంధ్ర న్యూస్ యాజమాన్యం ఈఈఓ నాగేశ్వర రావు, బ్యూరో ప్రసాద్, డస్క్ ఇంచార్జ్ కామేశ్వరరావు, జోగుపల్లి వారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. హరీష్ గురించి కొన్ని విషయాలు తెలుసుకుంటే జర్నలిస్ట్ గా అనేక స్థానిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. అంతేకాకుండా తన తోటి జర్నలిస్టు సోదరులతో స్నేహభావంతో అందరిని కలుపుకుంటూ పోవడం, అలాగే స్థానిక సంస్థలైన జీవీఎంసీ అధికారులు కానీ పోలీస్ సిబ్బందితో గాని స్థానిక మంచి స్నేహభావంతో మెసులు కుంటారు. అలాగే స్థానిక ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి ని పరిష్కారం అయ్యే మార్గాన్ని చూస్తారు. భవిష్యత్తులో జర్నలిస్టుగా మరిన్ని అవార్డులో రివార్డులు అందుకోవాలని అభిమానులు స్నేహితులు కోరుకుంటూ హరీష్ ను అభినందించారు.

## మాన వత్వానికి మారు పేరు నర్సంపేట ఆర్ టీ సి ఉద్యోగులు

**బస్సులో మర్చిపోయిన మొబైల్ ఫోన్ అందజేసిన నర్సంపేట డిపో ఉద్యోగులు..**



**నర్సంపేట,మార్చి 10(ప్రజాక్షేత్రం):**నర్సంపేట ఆర్టీసీ డిపో కి చెందిన టీజీ 03 జెడ్ 0008 ఎక్స్ ప్రెస్ బస్సు సోమవారం భద్రాచలం నుండి నర్సంపేట కి వస్తున్న క్రమంలో కురవి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన కల్లెపు పుష్పమ్మ అనే ప్రయాణికురాలు ఉదయం బయ్యారం లో బస్సు ఎక్కి మహబూబాబాద్ బస్టాండ్ రాగానే బస్సులో తన మొబైల్ ఫోన్ సుమారు 15000 వేల రూ, విలువగలది మర్చిపోయారు. అది గమనించిన కండక్టర్ జీకే స్వామి, డ్రైవర్ దస్తగిరి తన అధీనంలో ఉచ్చుకొని డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ సమక్షంలో నర్సంపేట సెక్యూరిటీ విభాగం వద్ద ప్రయాణికురాలు బంధువు కల్లెపు వెంకట్ గౌడ్ కి అందజేయడం జరిగింది. మానవత్వం చాటుకున్న కండక్టర్, డ్రైవర్ ని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపో ఏ డి సి ఖలీల్, టీ ఎస్ టీ రాజు, ఎస్ డి ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ఢీకొని మహిళ దుర్మరణం



**మునుగోడు,మార్చి 10(ప్రజాక్షేత్రం):**మునుగోడులో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కచలాపురం గ్రామానికి చెందిన గొర్ల కాపరి చిర బాలమ్మ చొల్లేడు రోడ్డులో గొర్రెలను తరలిస్తుండగా అతివేగంగా వచ్చిన ఇసుక ట్రాక్టర్ ఆమెను ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ఆమె శరీరం నుజ్జునుజ్జై అక్కడిక్కడే మృతి చెందింది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పేదలకు ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని,కబ్జా చేసిన దేవాలయ భూమిని ఇప్పించండి:కుప్పకంటి మాజీ సర్పంచ్ పెండ్యాల బొర్రన్న

**భీంగల్,మార్చి 10(ప్రజాక్షేత్రం):** భీంగల్ మండలంలోని కుప్ కల్ గ్రామంలో గత మాజీ సర్పంచ్ పెండ్యాల బొర్రన్న హయాంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన సుమారు 87 ఇండ్ల సర్టిఫికెట్లు పేదలకు ఇప్పించడం జరిగిందని, అందులో దాదాపు పది ప్లాట్లు నిరుపేదల స్థలాలు అమ్ముకున్నారని మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టా సర్టిఫికెట్లు ఉన్న వారికి భూమి లేదని అమ్ముకోవడం జరిగిందని,నిరుపేదలకు ఇల్లు కట్టుకుందామంటే ప్లాట్ లేకుండా చేశారని ఎవరన్నా వెళ్లి అడిగితే ఉన్నవి చూపిస్తా అని అంటున్నాడే తప్ప వారికి స్థలం చూపించడం లేదని అన్నారు.ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.దేవాలయ భూమి సుమారు 5 బిగాల 15 గంటలలో ఇతరులకు అమ్ముకొని సొంతంగా ఇల్లు కట్టుకున్నాడని అన్నారు.దేవాలయ భూమి దేవునికి చెందాలని



,నిరుపేదల స్థలం వారికి ఇప్పించాలని మాజీ సర్పంచ్ బొర్రన్న మీడియా ముందు వాపోయారు.మాజీ సర్పంచ్ తో పాటు నారాయణ,కె.రాజేందర్, ఎం.చందు,టి.లక్ష్మి, సంపంగి లక్ష్మి,భూదేవి తదితరులు పాల్గొన్నారు.

## భీంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కూనె జితేందర్

**భీంగల్,మార్చి 10(ప్రజాక్షేత్రం):**భీంగల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక సోమవారం నిర్వహించడం జరిగింది.ప్రెస్ క్లబ్ అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీలో ఉండగా అధ్యక్ష హోదాను కైవసం చేసుకోవడానికి ఎవరి ప్రయత్నాలు వారు చేశారు.సుదీర్ఘకాలంగా ఒకవైపు రోగుల సేవలో తరిస్తూ తమదైన శైలిలో మీడియా రంగంలో ఒక వెలుగు వెలుగుతూ 13 ఓట్ల మెజారిటీ తో కూనె జితేందర్ విజయ దుందుభి మోగించారు.ఉపాధ్యక్షుడుగా తిరునగరి పృథ్వీ రాజ్,కార్యదర్శి గా బర్కుంట రవి,కోశాధికారి గా అంబటి చంద్రం ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కూనె జితేందర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.భీంగల్ ఒకప్పటి పాత తాలూకా కేంద్రమైన



ప్రెస్ క్లబ్ లేకపోవడం చాలా విచారకరం అని అన్నారు.కార్యసాధకుడిగా ప్రెస్ క్లబ్ కు స్వంత నూతన భవన నిర్మాణానికై కృషి సల్పుతానని పేర్కొన్నారు. ఓటు వేసి గెలిపించిన పాత్రికేయ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## పేదల విద్యకు పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం:వేముల సాంబయ్య

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు మంజూరి**

**నర్సంపేట, మార్చి10(ప్రజాక్షేత్రం):**నర్సంపేట నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి 200 కోట్లను రూపాయలు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నర్సంపేట శాసనసభ్యులు మాధవ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల సాంబయ్య గౌడ్.

ఈ సందర్భంగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా పేదల విద్య పై చిత్తశుద్ధితో ముందుకు పోతుందని భవిష్యత్ తరాలకు మంచి విద్యను అందించి తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చే విధంగా ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేయడానికి 200 కోట్ల చొప్పున,55 నియోజకవర్గాల్లో 1100 కోట్లతో నిధులు విడుదల చేస్తూ జీవో విడుదల చేశారని అన్నారు. ఈ యొక్క నిధుల మంజూరు మొదటి విడత లోనే నర్సంపేట నియోజకవర్గానికి మంజూరు కావడానికి కృషి చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు నర్సంపేట నియోజకవర్గంలో గతంలో ఏనాడు నర్సంపేట నియోజకవర్గం ఇంత పెద్ద ఎత్తున నిధులు ఏ శాసనసభ్యులు తేలేదని అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గతంలో నర్సంపేట నియోజకవర్గంలో మోడల్ స్కూల్ ఆదర్శ పాఠశాల నిర్మాణానికి కృషి చేసి నర్సంపేట నియోజకవర్గం లో పేద బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి పాడుపడ్డారని అన్నారు.



## డాక్టర్ అద్దంకి దయాకర్ కి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ రాష్ట్ర నాయకులు మహ్మద్ రజాక్

**నారాయణపురం,మార్చి 10(ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ అద్దంకి దయాకర్ నీ ఖరారు చేసిన సందర్భంగా వారికి టీపీసీసీ రాష్ట్ర నాయకులు మహ్మద్ రజాక్ హైదారాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉస్మానియా యూనివర్శిటీ నుండి కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ నిఖార్సైన కార్యకర్త అయినటువంటి అద్దంకి దయాకర్ కి ఎమ్మెల్సీ గా ఖరారు చేయడంతో అధిష్టానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.అదే విధంగా ఓర్పు సహనం పట్టుదల కృషి ముఖ్యంగా నమ్మకం అనే దానికి అద్దంకి దయాకర్ ఒక ఉదాహరణ అని ఆయన అన్నారు.ఎన్ని పదవులు చేతికి చిక్కినట్టే చిక్కి వెనక్కి వెళ్లిన నేపథ్యంలో కూడా నిరుత్సాహానికి గురి కాకుండా కాంగ్రెస్ పార్టీ తప్పకుండా తనకు న్యాయం చేస్తది అని నిటారుగా నిలపడి గత పది సంవత్సరాలుగా తెలంగాణలో జరిగిన బిఆర్ఎస్ కేసీఆర్ నియంత పాలనకు వ్యతిరేకంగా ఎన్నో టీవీ చానల్ ప్రత్యక్ష డిబెట్ల ద్వారా కేసీఆర్ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు అర్థం అయ్యే విధంగా తెలియపరుస్తూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కీలక పాత్ర పోషించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వారు చేసిన సేవలు,త్యాగాలు గుర్తించి ఈరోజు పెద్దల సభకు ఎంపిక చేయడం అనేది చాలా గొప్ప విషయం అని ఆయన అన్నారు.ఎమ్మెల్సీ గా ప్రమాణ స్వీకారం చేపట్టిన రోజు నుండే ఎవరి కోసం ఐతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందో తెలంగాణ రాష్ట్రం వస్తె మా బ్రతుకులు మారుతాయి అని అనుకున్న నిరుద్యోగుల కోసం తీవ్రంగా శ్రమించి వారి ప్రతి ఒక్క నిరుద్యోగి ఉద్యోగిగా మార్చి వారి భవిష్యత్తు మార్చాలి అని తన ఎమ్మెల్సీ నిధులతో ప్రజా అభివృద్ధికి అవసరమైన విధంగా అభివృద్ధి చేసి ప్రజల గుండెలలో గొప్ప ప్రజా నాయకుడి గా చిర స్థాయిగా నిలవాలి అని ఆయన కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్గొండ డిసిసి ప్రధాన కార్యదర్శి రాంబాబు, నాయుడు పాల్గొన్నారు.



## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫీజు పోరు పోస్టర్ ఆవిష్కరణ.

**ఏలూరు మార్చి 10(ప్రజాక్షేత్రం):**

ఈనెల 12 వ తేదీన జరగబోయే వైయస్ఆర్ సీపీ ఫీజుపోరు కార్యక్రమాన్ని విద్యార్థులందరూ ఫీజుపోరుకి ఏకంకండి అంటూ గోపాలపురం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ హోంమినిస్టర్ తానేటి వనిత పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు విద్యార్థులకు ఏవైతే హామీలు ఇచ్చారో వాటిని నెరవేర్చాలని జిల్లా కలెక్టరేట్




లో వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేస్తున్నామని తెలియజేశారు.

## వెండితెరపై కనిపించనున్న జగ్గారెడ్డి... ఏ సినిమా అంటే...!

- ఏ వార్ ఆఫ్ లవ్ చిత్రంలో ప్రత్యేక పాత్రలో జగ్గారెడ్డి
- వడ్డి రామానుజం దర్శకత్వంలో చిత్రం
- వచ్చే ఏడాది ఉగాదికి రిలీజ్ తన పాత్ర ఇంటర్వెల్ ముందు వచ్చి, సినిమా చివరి వరకు ఉంటుందన్న జగ్గారెడ్డి




**సంగారెడ్డి మార్చి 10(ప్రజాక్షేత్రం):**తెలంగాణ కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ లీడర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సినీ రంగ ప్రవేశం చేస్తున్నారు. ఏ వార్ ఆఫ్ లవ్ అనే చిత్రంలో తాను ప్రత్యేక పాత్ర పోషిస్తున్నట్టు జగ్గారెడ్డి వెల్లడించారు. ఈ చిత్రానికి వడ్డి రామానుజం కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో తాను నిజ జీవిత పాత్రనే పోషిస్తున్నట్టు జగ్గారెడ్డి తెలిపారు. ఏ వార్ ఆఫ్ లవ్ చిత్రం వచ్చే ఏడాదికి ఉగాదికి ప్రేక్షకుల ముందుకు రానుందని వెల్లడించారు. ఇందులో తన పాత్ర ఇంటర్వెల్ ముందు వస్తుందని, సినిమా ఎండింగ్ వరకు ఉంటుందని వివరించారు. సినిమాలో నటించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నుంచి పర్మిషన్ తీసుకున్నాని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తాజాగా ఈ సినిమా పోస్టర్లు కూడా సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. దాంతో, జగ్గారెడ్డి తెరంగేట్రం అంశం హాట్ టాపిక్ గా మారింది.

## మూసి ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలి

**ఎండిపోతున్న పంట పొలాలు పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి**

**మాడుగుల పల్లి మార్చి 10 (ప్రజాక్షేత్రం):** మూసీ ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పాములపహాడ్ గ్రామంలో ఎండిపోతున్న పంట పొలాలను రైతులు, సీపీఎం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ ప్రాజెక్టు క్రింద మాడ్గుల పల్లి, వేములపల్లి, తిప్పర్తి మండలాల రైతులు ఎకరాకు 30 వేలకు పైగా పెట్టుబడి పెట్టి వారి పంట వేశారన్నారు. ప్రాజెక్టులో నీరు ఉండడం వలన నీరు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటాయని నమ్మకంతో పంటను వేశారన్నారు. రైతులు అప్పులు తీసుకొచ్చి ఆరుగాలం కష్టపడి పండించిన పంట చివరి దశలో ఎండిపోతున్న కూడా అధికారులు పట్టించుకోకపోవడం చాలా అన్యాయం అన్నారు. ప్రాజెక్టు పైన అజమాయిషీ లేకపోవడం వలన నీళ్ళు ఉన్నా కోసం చివరి రైతాంగానికి నీరు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు ఇరిగేషన్ అధికారులు స్పందించి నీటిని అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం ఎకరానికి కనీసం 20 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పంటల భీమా పథకం అమలు చేసి బ్యాంక్ రుణాలను వెంటనే మాఫీ చేయాలన్నారు. ఇది రైతు ప్రభుత్వం అన్ని చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతులను పట్టించుకోక పోవడం చాలా అన్యాయం అన్నారు.వెంటనే మూసీ ప్రాజెక్టు క్రింద ఉన్న పంట పొలాలను ప్రభుత్వం మరియు ఇరిగేషన్ అధికారులు పరిశీలించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన, వేములపల్లి మాడ్గులపల్లి మండలాల కార్యదర్శులు పాదూరు శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్ మండల నాయకులు పఠాని శ్రీను, తంగెళ్ళ నాగమణి, అయితగాని విష్ణు, చింతచెర్ల శ్రీను, పిండి వెంకట్ రెడ్డి,సబ్బు రవీందర్ రెడ్డి, అల్గుబెల్లి వెంకట్ రెడ్డి మరియు రైతులు చింతకాయల గంగయ్య, రావు వెంకట్ రెడ్డి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ

**తాండూరు మార్చి 10(ప్రజాక్షేత్రం):**తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.. ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి జన్మదినానీ పురస్కరించుకొని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిలాని (అడ్వకేట్), 8వ వార్డు మాజీ కౌన్సిలర్ ,వెంకన్న గౌడ్, కాంగ్రెస్ సోషల్ మీడియా తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కచ్చి ఒవైస్ 4వ వార్డు ఇంచార్జ్ ,షేక్ వసీం, సోషల్ వర్కర్ షేక్ యాసర్ ఆధ్వర్యంలో.. తాండూర్ లో గల బిసి, ఎస్సీ , బాలికల హాస్టల్లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన కిట్లు.. ప్యాడ్, పెన్నులు, పెన్సిల్, స్కేల్, రబ్బర్, షాప్నర్ లు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మేమందరం కలిసి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్టు అందించడం జరిగిందని అన్నారు. శ్రీనివాసరెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ముఖ్యంగా ఆర్బిఓఎల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి అక్కడ యువతకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. దానితోపాటు శుభకార్యాలకు, అంత్యక్రియలకు తన వంతు సహాయం అందిస్తున్నారని అలాంటి వ్యక్తి మన తాండూర్ లో ఉండడం మన అందరి అదృష్టమని అన్నారు.







## పండితాపురం లో కొలువైన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్న మేకల మల్లిబాబు యాదవ్.



**ఖమ్మం,మార్చి 10(ప్రజాక్షేత్రం):**కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో కొలువైన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా ఈనెల 8వ తారీకు నుండి 11 వ తారీకు వరకు జరుగు జాతర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగింది మరియు సోమవారం నాడు ఊరేగింపు ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం నాడు టి పి సి సి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాం రెడ్డి గోపాల్ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్,షేక్ ఫతే మహమ్మద్ స్వామివారిని దర్శించుకున్నారు.వారికి గ్రామ పెద్దలు,డి సి సి బి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,పూజారులతో మేళతాళాలతో ఎదురు వెళ్లి శాస్త్రోక్తంగా ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.తదనంతరం స్వామివారిని దర్శించుకుని, ఖమ్మం జిల్లాలో విశేష ప్రాచుర్యం పొందిన,మా ప్రాంత పురాతనమైన దేవాలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని,ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దేవాలయ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేస్తే బాధ్యత తీసుకుంటానని, స్వామివారి కరుణాకటాక్షాలు వల్ల గ్రామాలు రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని కోరుకుంటున్నామని రాంరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు.మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కాకతీయుల కాలంలో ప్రతిష్టించబడిన నాటి నుండి సాంప్రదాయపరంగా శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమాలు మహాశివరాత్రి తర్వాత వచ్చే పాల్గొన శుద్ధ ఏకాదశి నాడు జరుపుతున్నామని ఎంతో మహిమగల దేవుడని, ప్రతి సంవత్సరం నాలుగు రోజులపాటు జాతర కార్యక్రమం వైభవంగా జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి,రాం రెడ్డి జగన్నాథ రెడ్డి, నల్లమోతు రామకృష్ణ, కొంగర.మాధవరావు, నల్లమోతు లక్ష్మయ్య, దమ్మాలపాటి సత్యనారాయణ భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్,మేకల మల్లికార్జునరావు,మద్దినేని రమేష్,పుల్లయ్య,బత్తుల నాగరాజు భూక్యా నాగేంద్రబాబు,దిండిగల శబరినాథ్,దొడ్ల వేణు,బత్తుల వీరబాబు, పసుమర్తి సత్యం, కొమ్మినేని అప్పారావు, ధరావత్ అనురాధ బత్తుల వీరబాబు బత్తుల ఉపేందర్ దండగల దేవేంద్ర దొడ్ల మల్లేశం బండి ఉపేందర్ బండి లక్ష్మీనర్సు,బానోతు రామచంద్రు,మొగిలి శ్రీనివాస్ మరియు తదితరులు భక్త బృందం పాల్గొన్నారు.

# గ్రామాల్లో నాణ్యతలేని సిసి రోడ్లు

**స్పెషల్ ఆఫీసర్ల పాలనలో గాడి తప్పుతున్న గ్రామాలు**
**కొన్ని గ్రామాల్లో మంచినీళ్లు లేకపోవడం విడ్డూరం.**
**జాతీయ గ్రామీణ ఉపాధి హామీపని**
**రోజుకు 600 వేతనం చెల్లించాలి**



**కొండాపూర్,మార్చి 10 (ప్రజాక్షేత్రం):**సిపిఎం కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తెర్పోల్ గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారానికై సోమవారం పర్యటన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సిములు మాట్లాడుతూ.. గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ల పాలన వలన అభివృద్ధి కుంటుపడిందని కనీస సౌకర్యాలు అయినటువంటి మంచినీళ్లు లేకపోవడం విడ్డూరమని అన్నారు.మురికి కాలువలు శుభ్రంగా లేకపోవడం వలన దోమలు పెరిగి ప్రజలకు జబ్బులు వచ్చే పరిస్థితి ఉందని వెంటనే శుభ్రపరచాలని అన్నారు. మురికి కాలువల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని ప్రజలు తిరిగేటువంటి చోట్లల్ల పైకప్పులు కూలిపోయి చీకట్లో ప్రజలు మొరికి కాలువల్లో పడుతున్నారని పైకప్పుల నిర్మాణాన్ని చేపట్టాలని అన్నారు. ఉపాధి హామీలో ప్రతి వారం ప్లేసిప్పు ఇవ్వాల్సి ఉన్నా 15 రోజులకు ఒకసారి కూలీ డబ్బులు ఇవ్వాలని చట్టం చెబుతున్న పే స్లిప్పులు కూలీ డబ్బులు నెలలు గడుస్తున్నా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీలో 200 రోజుల పని దినాలు కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని అన్నారు.ఎండలు ముదురుతున్న సందర్భంగా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంటుంది కనుక టెంట్లో మంచినీళ్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పని ప్రదేశంలో ఉంచాలని అన్నారు. రుణమాఫీ కానటువంటి రైతులు గగ్గోలు పెడుతున్నారని ప్రతి రైతుకు రుణమాఫీ వెంటనే చేయాలని రైతు భరోసా కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ భరోసా పథకం కింద భూమి లేనటువంటి పేదలకు 12 వేల రూపాయలు ఇవ్వలేదని ఈ గ్రామంలో భూమి లేనటువంటి కూలీలు ఉన్నారని వారందరికీ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే. రాజయ్య,వెంకటేశం, సుదర్శన్,రాజు,అనసూయ, నాగమణి,ఎల్లయ్య,రాజ్ కుమార్,విజయ్, ఆంజనేయులు,రమేష్, లక్ష్మయ్య ,శ్రీశైలం,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ మునుగోడు మండల 9వ మహాసభలను జయప్రదం చేయండి.



**మునుగోడు,మార్చి 10(ప్రజాక్షేత్రం):**భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ మునుగోడు మండల 9వ మహాసభలు ఈనెల 16 తారీకున మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభల కరపత్రాన్ని మండల కమిటీ సభ్యులతో కలిసి డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు కట్ట లింగస్వామి,మిర్యాల భరత్ లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1980 సంవత్సరంలో నవంబర్ 1, 2,3 తారీకులలో పంజాబ్ రాష్ట్రంలోని లూథియానాలో మొదటి మహాసభల్లో ఏర్పడిందని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు యువజన సమస్యల మీద, స్థానిక సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహిస్తూ భారతదేశంలోని ఒక కోటి 50 లక్షల సభ్యత్వం తోటి అతిపెద్ద యువజన సంఘం ఎదిగిందని తెలియజేశారు.మన మునుగోడు మండలంలో కూడా అనేక సమస్యల మీద పోరాటాలు నిర్వహించామని, యువకులు చెడు మార్గంలో నడవకుండా గంజాయి,డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతి పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు.గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యల మీద ఉన్నత అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని,స్వతంత్ర సమర యోధులు, మహనీయుల జయంతి,వర్ధంతి కార్యక్రమాలను ఒక ఉత్సవాలుగా నిర్వహిస్తూ విద్యార్థులకు బహుముఖ పోటీలను మరియు యువతను క్రీడా పోటీలలో పాల్గొనే విధంగా ఉత్తేజపరుస్తూ వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు.ఈ మహాసభలు వచ్చే మూడు సంవత్సరాలు మండలంలో స్థానిక ప్రజా సమస్యల మీద,యువజన సమస్యల మీద,విద్యా వైద్యం ఉపాధి అవకాశాల అందరికీ అందేలా ఆ పోరాటాలు ఉంటాయని ఆ దిశగా భవిష్యత్తు కార్యాచరణ ఈ మహాసభల్లో రూపుదిద్దుతామని తెలియజేశారు.ఈ మహాసభలకు వ్యాపారవేత్తలు,రాజకీయ నాయకులు,అన్ని వర్గాల ప్రజలు,యువకులు హార్దికంగా, ఆర్థికంగా సహకరించి ఉద్యమానికి మరింత చేయూతనివ్వాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొడ్డుపల్లి నరేష్, శ్రావణ్,శివకృష్ణ,ప్రజాసంఘాల నాయకులు ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ శాంతిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు రహీమ్ షరీఫ్



**నారాయణపురం, మార్చి 10(ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయ్ శాంతి నీ ఖరారు చేయడంతో ఈరోజు వారు నామినేషన్ పత్రాలను సమర్పించడం కోసం శాసన సభ లో రావడం సందర్భంగా వారికి మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమరాలు అయినటువంటి విజయ్ శాంతి కి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఖరారు చేయడంతో ఒక మహిళను శాసన మండలి కి ఎన్నిక చేయడం ద్వారా మహిళల గౌరవం మరింత ఎక్కువగా ఉన్నత స్థానంలో నిలబెట్టినందుకు అధిష్టానానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియచేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న రిపోర్టర్ నాని ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన ఏపీడబ్ల్యుజేఎఫ్ నేతలు

ఏలూరు జిల్లా మార్చి 10(ప్రజాక్షేత్రం):గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రిపోర్టర్ సాధనాల మునీశ్వరరావు (నాని) ని బుధవారం ఉదయం ఏపీడబ్ల్యుజేఎఫ్ నేతలు కంద్రిగ గూడెంలోని నాని నివాసానికి వెళ్లి పరామర్శించారు. కొంత మొత్తాన్ని ఆర్థిక సాయంగా నానికి అందజేశారు. అనునిత్యం ఒడిదుడుకులతో మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్ట్ లు ఆరోగ్యంపట్ల జాగ్రత్తగా ఉండాలని నేతలు సూచించారు. నానికి ఆర్థిక సాయం చేసిన జర్నలిస్ట్ లను పేరు పేరునా అభినందించారు. నానికి ఆర్థిక సాయం అందజేసిన వారిలో ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె. బాలసౌరి, జిల్లా అధ్యక్షులు సయ్యద్ జబీవుల్లా (జబీర్) కార్యదర్శి వైవి. హరీష్, జిల్లా కమిటీ సభ్యులు కె. సోమ శేఖర్, టి. వెంకట్రావు, ఎస్. ఋషీరావు, వై. జయ దాస్, పి. మిల్టన్ ప్రతాప్, పి. కళ్యాణ్, దొరబాబు లు ఉన్నారు.



## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆహిబిరం:గ్రామ సర్పంచ్ మాజీ అంగిరేకుల పాండు



**నాంపల్లి,మార్చి 10(ప్రజాక్షేత్రం):**నాంపల్లి మండలం లో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ శంకర కంటి ఆసుపత్రి మరియు ఫినిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం లింగోటం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ అంగిరేకుల పాండు ఆధ్వర్యంలో స్వాములవారి లింగోటం గ్రామం నుండి ఉచిత కంటి పరీక్షలకు వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో నూనె వెంకటయ్య, గోపు వెంకటయ్య,దుబ్బ యాదయ్య,గజ్జల లక్ష్మయ్య, గజ్జల రామస్వామి,ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్నరైతు రుణమాఫీ,రైతు భరోసా రైతు ఖాతాలలో జమ చేయాలి:రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం



**చండూరు,మార్చి 10(ప్రజాక్షేత్రం):**పెండింగ్ లో ఉన్నరైతు రుణమాఫీ,రైతు భరోసారైతు ఖాతాలలోజమ చేయాలిఅని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుబండ శ్రీశైలంఅన్నారు. సోమవారం చండూరు మండల పరిధిలోనినేర్మట గ్రామంలోరైతు సంఘం నూతన మండల కమిటీ ఎన్నుకున్న సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికిపండించినపంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని,పార్లమెంట్లో చట్టం చేయాలనిఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు నల్ల చట్టాలను విద్యుత్ సంస్కరణలను ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ మార్కెట్లను ప్రైవేటుకరణను ఉపసంహరించుకోవాలని ఆయన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ సందర్భంగారైతు సంఘం నూతన అధ్యక్షునిగాకొత్తపల్లి నరసింహ,మండల కార్యదర్శిగా ఈరటి వెంకటయ్య, మరోఐదుగురుతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలోసిఐటియు జిల్లా నాయకులుజెర్రిపోతుల ధనంజయ,ఈరటి వెంకటయ్య,ఈరగట్ల యాదయ్య,నరసింహ,రాములమ్మ,యాదయ్య,నరసింహ, నారపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన భరత్ కుమార్ రెడ్డి.



**కొండాపూర్,మార్చి 10 (ప్రజాక్షేత్రం):**కొండాపూర్ మండల నూతన ఎస్సైగా సోమవారం భరత్ కుమార్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతకుముందు వి,ఆర్ వికారాబాద్ ఎస్సై గా విధులు నిర్వహించారు. కొండాపూర్ ఎస్సైగా ఉన్న హరి శంకర్ గౌడ్ హైదరాబాద్ బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తూ.. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని,అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్ట రీత్యా కఠినంగా వివరించడం జరుగుతుందని వారు తెలియజేశారు.

## చదువుల తల్లికి ఘన నివాళి.

**ఏలూరు జిల్లా మార్చి 10(ప్రజాక్షేత్రం):** చింతలపూడిస్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుల తల్లి క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతిని ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరాంవు ఆధ్వర్యంలో జరిగింది. ప్రిన్సిపల్ శ్రీనివాసరావు సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. వైస్ ప్రిన్సిపాల్ ఎన్. జె . కె నరేంద్ర కుమార్ ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ. వెంకటేశ్వరరావు సావిత్రిబాయి పూలే భర్త మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను ఎలా కొనసాగించారో సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ఐ. క్యూ. ఏ. సి కోఆర్డినేటర్ డాక్టర్ సయ్యద్ మీర్ హసీం, మ్యాథమెటిక్స్ హెచ్. ఓ. డి డాక్టర్ దేవానందం ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమానికి హాజరై ఘన నివాళులు అర్పించారు.



## సావిత్రిబాయి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్



**విశాఖపట్నం,మార్చి 10(ప్రజాక్షేత్రం):**విశాఖపట్నం,మద్దిల పాలెం, కృష్ణ కాలేజ్ రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో శ్రీమతి సావిత్రీబాయి జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జ్యోతిరావు పూలే గారి చిత్ర పట్టానికి మాజీ మంత్రి వర్యులు,జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ పూలతో నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ జల్లపల్లి సుబద్ర,శాసన మండలి సభ్యురాలు కుంభ రవి బాబు,మాజీ శాసన సభ్యులు తైనాల విజయకుమార్,చింతలపూడి వెంకటరామయ్య, నియోజకవర్గ సమన్వయకర్తలు తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి,రాష్ట్ర అనుబంధ విభాగం అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ జిల్లా అనుబంధ విభాగం అధ్యక్షులు దొడ్డి కిరణ్,పులగమ కొండ రెడ్డి,పెడాడ రమణి కుమారి, శనపల రవింద్ర భరత్, కో ఆప్షన ఎం.డి షరీఫ్ ,పార్టీ ముఖ్య నాయుకులు మొల్లి అప్పారావు, జిల్లాకర్ర నాగేంద్ర , నియోజకవర్గ యువజన్ విభాగం అధ్యక్షుడు మువ్వల సతోష్ కుమార్, ఇల్లుపు శ్రీనివాస్ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు లెంక జ్ఞాన్ రావు (కార్తీక్), సెట్టి నిఖిల్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గుత్త సత్య సాయి వరప్రసాద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ బీసీ నాయకులు

**ఏలూరు మార్చి 10(ప్రజాక్షేత్రం):**జిల్లా లింగపాలెం మండల తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు, మాకు అత్యంత ఆప్తులు, మాజీ జడ్పీటిసి సభ్యులు & రాష్ట్ర తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ, పెద్దలు శ్రీ గుత్తా సత్య సాయి వర ప్రసాద్ (పెదబాబు) ఎస్సీ బీసీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినపల్లి శ్రీన చింతలపూడి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు జిల్లా బీసీ సాధికారక అధ్యక్షులు చక్రపు మారేశ్వరావు,పొదిల జేమ్స్, పొదిల రాటాలు నియోజకవర్గ కార్యదర్శులు పాల్గొన్నారు.



## మిలియన్ మార్చ్ డే విజయవంతం

**వలిగొండ,మార్చి 10(ప్రజాక్షేత్రం):**తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన, మిలియన్ మార్చ్ 10న విజయవంతమైన సందర్భంగా హైదరాబాద్ అమరవీరుల స్తూపం దగ్గర సోమవారం రోజున నివాళులర్పించిన సందర్భంగా ఉద్యమ నాయకుడు చెరుకు సుధాకర్, అన్నతో టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ,మరియు మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి పిట్టల విజయలక్ష్మి ,ఇతరులు పాల్గొన్నారు,



## సీఎం రేవంత్ రెడ్డి,మునుగోడు ఎమ్మెల్యేకి కృతజ్ఞత సమావేశం



**చండూరు, మార్చి10(ప్రజాక్షేత్రం):**సీఎం రేవంత్ రెడ్డి చేనేత కార్మికులకు రూ.లక్ష రుణమాఫీ ప్రకటించి జీవో విడుదల చేసిన సందర్భంగా చండూరులో కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మార్కండేశ్వర స్వామి దేవాలయంలో కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మశాలి సంఘం చండూరు పట్టణ అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య మాట్లాడుతూ పార్టీలకతీతంగా పద్మశాలీలందరూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేత కార్మికులకు, పద్మశాలీలకు తాను అన్ని విధాల అండగా ఉంటానని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్ని విధాల కృషి చేస్తున్నారని తెలిపారు.పద్మశాలీయుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.లక్ష విరాళాలని ఈ సందర్భంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, గౌరవ సలహాదారుడు కోడి గిరి బాబు,కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు జూలూరు వెంకటేశం,పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు పున్న ధర్మేందర్,ఉభయ దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు,చిట్టిప్రోలు వెంకటేశం,సంగెపు మల్లేష్, బొల్ల జనార్ధన్,సంగెపు శ్రీనివాసులు,తిరందాసు ఆంజనేయులు, సిపిఎస్ ఫౌండర్ చైర్మన్ రాపోలు ప్రభాకర్, చైర్మన్ చెరుపల్లి కృష్ణ, కర్నాటి శ్రీను,యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్,సిపిఎస్ గౌరవ సలహాదారులు ఏలే శ్రీను, సంగెపు శ్రీను,రావిరాల రాజు, అశోక్,బిక్షం,మణికుమార్ రవి భాస్కర్ పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి:జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం,మార్చి 10(ప్రజాక్షేత్రం):**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, పరిశీలించి పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అన్నారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన బేతిని అప్పారావు చీపురికుంట చెరువు (సర్వే నెంబర్ 280 లో 6 ఎకరాల 1 గుంట) కు నిధులు కేటాయించి పునరుద్ధరణ,ఆక్రమణల తొలగింపు,రక్షణ కల్పించుటకు చర్యలు తీసుకోవాలని కోరగా మండల తహసిల్దార్,నీటి పారుదల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.రఘునాథ పాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన టి. శ్రీనివాస్ రావు తన సంతకం ఫోర్జరీ చేసి సర్వే నెంబర్ 284 లో 38 గుంటల తప్పుడు డాక్యుమెంట్ తయారు చేసి పాస్ బుక్ పొందటంపై విచారణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ రఘునాథపాలెం మండలంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సింగరేణి మండలానికి చెందిన సయ్యద్ చాంద్ పాషా సర్వే నెంబర్ 161 నందు ఉన్న పట్టా భూమిలో 1981 సంవత్సరంలో ఇల్లు కట్టుకొని ఉంటున్నానని,ఈ ఇంటి స్థలం నిషేదిత జాబితా నుంచి తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే బోర్డు ఛైర్మన్ తో సమావేశమైన ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం,మార్చి 10 (ప్రజాక్షేత్రం ):**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి ఖమ్మం జిల్లాలో నెలకొన్న సమస్యలపై రైల్వే బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్ తో సమావేశమై చర్చించారు. ఎంపీ రవిచంద్ర ఢిల్లీలోని రైల్ నిలయంలో సోమవారం ఆయన్ను కలిసి తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో నెలకొన్న సమస్యల గురించి ప్రస్తావిస్తూ వినతిపత్రం అందజేశారు. పలు రైల్వేస్టేషన్ల ఆధునీకరణ, కొత్తగా ప్లాట్ ఫారంల ఏర్పాటు,పాత వాటి విస్తరణ, కోవిడ్ కు ముందు రద్దు చేసిన రైళ్లను. పునరుద్ధరించడం,అదనపు హాల్టింగ్ లు,మరిన్ని రైలు సర్వీసులను ప్రారంభించడం తదితర అంశాలపై ఎంపీ రవిచంద్ర బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్ తో చర్చించారు.ఎంపీ వద్దిరాజు ప్రస్తావించిన అంశాల పట్ల ఛైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

## మహాలింగాపురంలో సావిత్రిబాయి పూలే కు ఘన నివాళులు



**శంకర్ పల్లి మార్చి 10(ప్రజాక్షేత్రం ):**రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం లోని మహాలింగాపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే కి ఘనమైన నివాళులు అర్పించారు. అంబేద్కర్ భవనంలో చిన్నారి విద్యార్థుల సమక్షంలో సావిత్రిబాయి పూలే యొక్క త్యాగాన్ని, ఆమె సమాజానికి చేసిన సేవలను స్మరించుకొని క్యాండిల్స్ తో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు బోడ మల్లేశం మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే త్యాగం వల్లే నేడు మహిళలు ఆత్మగౌరవంతో నివసిస్తున్నారని,శనాడు సాంఘిక దురాచారాలపై, సామాజిక అసమానతలపై, పోరాటం చేసి సమాజాన్ని చైతన్యం చేసి, అసువులు బాసిన ఆ మహాసాధ్వి సావిత్రిబాయి పూలే దూరమయ్యారని అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మన మధ్య లేకున్నా, తన ఆలోచనలే సమాజానికి దిక్సూచిగా మారి.. సమాజాన్ని ముందుకు నడిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బోడ మల్లేశం, తాళ్ల రవీందర్, బోడ ప్రశాంత్,శంకరోళ్ల ఎల్లేష్, గూని రాజేష్, తాళ్ల కరుణాకర్, బొప్పె పెంటయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

## గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టం తేవాలి.

- ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు ద్రోహం
- కాంగ్రెస్ రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదు.
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ.




**కవాడిగూడ, మార్చి 10(ప్రజాక్షేత్రం):** ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకూ ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకొస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తుచేశారు. గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టానికి రూపకల్పన చేయాలని అన్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ హైదరాబాద్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద సోమవారం జరిగిన రిలే నిరాహార దీక్షలకు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. గత నోటిఫికేషన్లకు వర్గీకరణ వర్తింపజేస్తామని గతంలో ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ చట్టం (రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్ ఆక్ట్ 2000) రూపొందించారని తెలిపారు. ఆ చట్టంలో గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌కు వర్గీకరణ సూత్రం వర్తింపజేసేలా 4వ నిబంధనను పొందుపరిచారని చెప్పారు. ఆ చట్టాన్ని ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశీలించాలని సూచించారు. గతంలో ఇచ్చిన నోటిషికేషన్‌లో వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టడం సాధ్యం కాదని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. గతంలో చంద్రబాబు చూపెట్టిన నిజాయితీని రేవంత్‌రెడ్డి చూపెడితే ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌లో వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. వర్గీకరణ వ్యతిరేక తీర్పును వేగంగా అమలు చేశారని, వర్గీకరణ అమలు తీర్పును అమలు చేయడానికి కొర్రీలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. అప్పుడు కాంగ్రెస్, ఇప్పుడు కాంగ్రెస్సే అధికారంలో ఉందని గుర్తుచేశారు. ఎస్సీ ఉద్యోగాలను మాలలకు దోచిపెట్టడమే కాంగ్రెస్ విధానమని మంద కృష్ణ మాదిగ విమర్శించారు. ఓ వైపు ఎస్సీ వర్గీకరణ చట్టం వస్తుందని చెబుతూనే.. మరోవైపు చట్టం రాకముందే ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేయడం మాదిగలకు ద్రోహం చేయడమేనని అన్నారు. గ్రూప్ 1, 2, 3, డబ్ల్యూహెచ్‌వో, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ తదితర అన్ని ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మాలల కోసం మాదిగలకు అన్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాదిగలకు చేస్తున్న అన్యాయాన్ని ఎదుర్కోవడానికి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పుడు దీక్షలు కొనసాగుతున్నాయని తర్వాత శాంతియుతంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని అన్నారు. తహశీల్దార్, కలెక్టర్ కార్యాలయాల ముట్టడిలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు పృథ్వి రాజ్, తెలంగాణ విఠల్, సయ్యద్ ఇస్మాయిల్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మరక్షణకు కరాటే అవసరం కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్



**దుబ్బాక, మార్చి 10(ప్రజాక్షేత్రం) :** సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణం లోని సిద్ధార్థ కాన్సెప్ట్ స్కూల్ లో సోమవారం యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షల్లో దుబ్బాక మండలం నుండి సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొనగా 19 మంది సిద్దిపేట జిల్లా,దుబ్బాక పట్టణ విద్యార్థులు విజేతలుగా గెలిచి సర్టిఫికెట్స్ బెల్ట్స్ సొంతం చేసుకున్నారు. బ్రౌన్ బెల్ట్స్ లక్షిత, లోకేష్. గ్రీన్ బెల్ట్స్ హర్షవర్ధన్, నిషాల్. ఆరంజ్ బెల్ట్స్ భవ్య శ్రీ, అక్షయ, అక్షిత, అర్చన, చరణ్, విహాన్. ఎల్లో బెల్ట్స్ పల్లవి, వి అక్షయ, అక్షర, పి సాత్విక్, బి సాత్విక్, ఆరోవ్, క్రిష్, చైతన్య సాధించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న ప్రస్తుత సమాజంలో మహిళలకు చదువుతోపాటు ఆత్మ రక్షణ విద్య కరాటే ఎంతో అవసరమని మాస్టర్ బురాని శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్ ఉన్నారు.

## వర్కట్ పల్లిలో నూతన సింగల్ విండో భవనాన్ని నిర్మించాలి:సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి



**వలిగొండ,మార్చి 10(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలం పరిధిలోని వర్కట్పల్లి గ్రామంలో పాత సింగల్ విండో కార్యాలయ ప్రాంగణంలో నూతన భవనాన్ని వెంటనే నిర్మించాలని సింగల్ విండో చైర్మన్ ల ఎంపికలో, రిజర్వేషన్ అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.సోమవారం రోజున వర్కర్ పల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం మాజీ ఉపసర్పంచ్ ఆకుల మారయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఇటీవల గ్రామంలో నిర్వహిస్తున్న సిసి రోడ్లపై అధికారులు పర్యవేక్షించాలని,సక్రమంగా నీరు పోయాక పోవడం గతంలో వేసిన సిసి రోడ్లు సంవత్సరంలోపే పగుళ్లు వచ్చాయని అన్నారు.అలా జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి,మెట్టు రవీందర్ రెడ్డి, చేకూరి నరసింహ, మాజీ ఉపసర్పంచ్ మాదుగుల వెంకటేశం,మాదుగుల కృష్ణవేణి పాల్గొన్నారు.

## ఘనంగా 12 వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం,మార్చి 10(ప్రజాక్షేత్రం ):**జగదాంబ జంక్షన్ వద్ద జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ జనసేన పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనసైనికులు, వీర మహిళతో కలిసి భారీ కేకను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిఠాపురంలో 14వ తేదీన జరిగే భారీ సదస్సుకు ప్రతి ఒక్కరు భారీగా తరలి రావాలని కోరుతూ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని గాక,దేశంలోనే ప్రజలందరూ జనసేన పార్టీ వైపు చూస్తున్నారని,ఈ నెల 14 న జరిగే భారీ బహిరంగ సభ ఘనంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని పిలుపునిచ్చారు.జనసేన పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని గౌరవ ఉపముఖ్యమంత్రి వర్యులు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం తపిస్తారని అన్నారు. ప్రజలుకు సేవ చేయడంలో జనసేన పార్టీ శ్రేణులు ముందువుండాలని పిలుపునిచ్చారు. పార్టీలో మొదటి నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కొని,పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ మేలు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ లు,జనసేన పార్టీ సౌత్ నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి ,జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్, 33 వార్డ్ కార్పొరేటర్ శ్రీమతి వసంత లక్ష్మి జి కె,32వ కార్పొరేటర్ శకందుల నాగరాజు,స్టేట్ డైరెక్టర్ శ్రీమతి రూప,వివిధ వార్డుల అధ్యక్షులు,జనసేన పార్టీ వీర మహిళలు,జన సైనికులు, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.



## మాలల ఒత్తిడికి తలొగ్గిన రేవంత్ సర్కార్



### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు రిలే దీక్షలు

**నవాబు పేట మార్చి 10(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలతో పాటు అన్ని రకాల ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలిపివేయాలని నిరసనకు దిగారు. సోమవారం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ నిరవధిక దీక్షలను చేపట్టారు. ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా నాయకులు గుట్టకింది రవి కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి చిటిగిద్ద కిష్టయ్య మాదిగ, హాజరై ఎస్సీ వర్గీకరణ చేయడంతో పాటు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయకుండా, రిజర్వేషన్లు కేటాయించకుండా ఉద్యోగ నియామక ఫలితాలను విడుదల చేయడంతో.. మాదిగ నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తర్వాతనే ఉద్యోగ నియామక ఫలితాలు విడుదల చేయాలన్నారు. అప్పటివరకు ఫలితాల విడుదలను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండలం అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ, బద్రి మాదిగ, నర్సిములు మాదిగ, నర్సిములు మాదిగ, జాన్ మాదిగ, చంద్రం మాదిగ, శ్రీకాంత్ మాదిగ, సంజీవ్ మాదిగ, రమేష్ మాదిగ, రాములు మాదిగ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కన్న కొడుకులకు.. భారమైన వృద్ధ తల్లిదండ్రులు..!?

**మెదక్ మార్చి 10(ప్రజాక్షేత్రం):** వయస్సు మీద పడి చివరి అంకంలో ఉన్న తల్లిదండ్రులకు పుట బువ్వ పెట్టాని పుత్రుల నిర్వాకం ఇది.. డెబ్బై ఏళ్లు దాటి.. ఇద్దరు కుమారులు చేర దీయకపోవడంతో పస్తులతో ప్రజావాణికి వచ్చి ఫిర్యాదు చేసిన ఉదంతం సోమవారం చోటు చేసుకుంది. వెల్దుర్తి మండలం ఉప్పులింగాపూర్ కు చెందిన దేశి కొమురయ్య, శివ లక్ష్మి లకు సత్యనారాయణ, కాశీనాథం ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇక కుమారుడు హైదరాబాద్ లో నివాసం ఉంటుండగా మరో కుమారుడు వెల్దుర్తిలో వ్యాపారం చేస్తున్నాడు. తల్లిదండ్రుల కృషితో అర్థికగా బాగానే ఉన్నా, వృద్ధాప్యం లో ఉన్న తల్లిదండ్రుల బాగోగులు మాత్రం పట్టించుకోవడం లేదని స్వయంగా తల్లిదండ్రులు మెదక్ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. భోజన వసతి తో పాటు బాగోగులు చూసుకుంటే చాలని వారు విన్నవించుకున్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటి రెప్పల చూసుకోవాల్సిన పుత్రులు వారిని పట్టించుకోకుండా వదిలేయడం పై చూసిన వారంతా అయ్యో అంటూ జాలి పడ్డారు. ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ బాధిత తల్లిదండ్రులకు చట్ట ప్రకారం న్యాయం చేయాలని ఆదేశించారు.



## మహిళా జర్నలిస్టులకు అధిక ప్రాదాన్యత :సమాచారశాఖ కమిషనర్ హరీష్

**హైదరాబాద్, మార్చి 10(ప్రజాక్షేత్రం ):**రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని సమాచార శాఖ కమిషనర్ హరీష్ అన్నారు. మీడియా అకాడమి భవన్లో ఆదివారం మహిళా జర్నలిస్టులకు "ఆన్‌లైన్ జర్నలిజంమహిళా జర్నలిస్టుల పాత్ర" అంశంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరీష్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. మహిళా జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారిలో ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. జర్నలిజంలో మహిళా ప్రాతినిధ్య మరింత పెరగాలని మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఐ.ఎస్.బి డేటా సైన్స్ ప్రొఫెసర్ మది విశ్వనాథం, ఏఐ నిపుణుడు రాకేష్, ఐ.ఎస్.బి డేట సైన్స్ కాలేజీ డైరెక్టర్ శృతి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మాధవి రవికుమార్, పలు అంశాలపై వివరించారు. వివిధ ప్రాంతాల నుండి పలువురు మహిళా జర్నలిస్టులు హాజరయ్యారు.



# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలు తర్వాతే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఉద్యోగా నియాకాలు చెప్పట్టాలి

- వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు...
- మాదిగ నిరుద్యోగులతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెలగాటం...
- నిండు అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు మాటిచ్చి తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...
- ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ, కొడిగంటి మల్లికార్జున్ మాదిగ.



**వికారాబాద్ మార్చి 10(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, మరియు ఇతర ఉద్యోగ నియామకాల పరీక్ష ఫలితాలు విడుదల చేస్తు, మాదిగల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జరుగు ఈ నిరసన దీక్షను సోమవారం వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టగా ఈ దీక్షను వికారాబాద్ దళిత సంఘం నాయకులు జగదీష్ ప్రారంభించారు. ఎస్సీల వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించిన తరువాతనే అన్ని ఉద్యోగ నియామకాలను చేపట్టాలని సోమవారం రిలే దీక్షలు ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ, కొడిగంటి మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్ట భద్దత కల్పించకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలను విడుదల చేయడం ఆపాలని, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చినటువంటి హామీ ప్రకారం అన్ని నియామకాల్లో వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా మాదిగ నిరుద్యోగులు వర్గీకరణ లేక నష్టపోయారని అన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2 ,గ్రూప్ 3 యొక్క ఫలితాలను ఎస్సీ వర్గీకరణ అమలు పరచకుండా ఫలితాలను విడుదల చేయడం వల్ల మాదిగలకు నిరుద్యోగులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించి గ్రూప్స్ ఉద్యోగాలలో మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాదిగల మీద కపట ప్రేమ ఆపి తక్షణమే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్ట భద్దత తెచ్చి మాదిగల పట్ల నిజమైన ప్రేమను చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు జగన్ మాదిగ, సినియర్ నాయకులు బంటారం మండల ఇన్చార్జి భారత్ మాదిగ, శ్రీశైలం మాదిగ మండలం అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ మాదిగ, కులకచ్చర్ల మండల అధ్యక్షులు రాజు మాదిగ, ధారూర్ మండలం ఇన్చార్జి తాండూర్ మండల అధ్యక్షుడు జగదీష్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ వికారాబాద్ మండల ఇంచార్జి మధు మాదిగ, మాదిగ, అనిల్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోతున్న రైతుల ఆత్మహత్యాయత్నం



**ఇబ్రహీంపట్నం మార్చి 10(ప్రజాక్షేత్రం):** రైతులకు ఎలాంటి సమాచారం, పరిహారం ఇవ్వకుండానే తమ భూముల్లో నుంచి ఫ్యూచర్ సిటీ కోసం 300ఫీట్ రోడ్డుకు కడీలు పాతారంటూ భూములు కోల్పోతున్న బాధిత రైతులు రంగారెడ్డి కలెక్టరేట్ మెయిన్ గేట్ ముందు రావిర్యాల రైతులు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేశారు. ధీంతో అక్కడే ఉన్న పోలీసులు, ఆత్మహత్య చేసుకోబోతున్న రైతులను అడ్డుకున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల ఓఆర్ఆర్ ఎగ్జిట్ 13 నుండి కందుకూరు మండలం బేగారి కంచ ఫ్యూచర్ సిటీ వరకు 300 ఫీట్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్డును ప్రభుత్వం నూతనంగా నిర్మించనుంది. అందుకు మొత్తం 449.27 ఎకరాలను ప్రభుత్వం రైతుల నుండి సేకరించనుంది. ఆ దిశగా ప్రభుత్వం వేగంగా పనులు చేస్తోంది. గ్రామాల వారిగా రైతులు, వారు కోల్పోతున్న భూముల వివరాలను వెల్లడించింది. ఆ భూముల్లో ప్రస్తుతం 300 ఫీట్ల రోడ్డుకు హద్దులను ఏర్పాటు చేస్తున్నారు. ధీంతో ఆ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తమకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా, ఎంత ఇస్తామని కూడా చెప్పకుండానే తమ భూముల్లో కడీలను పాతడంతో మహేశ్వరం మండలం కొంగర కుర్దూ రెవెన్యూ గ్రామానికి చెందిన రైతులు సర్వేనెంబర్ 13 గల రైతుల పట్టా భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్న భూమిలో ఇటీవల సర్వే నెంబర్ ప్రకారం.13 లో మొత్తం భూములు పోతున్నాయని కలెక్టరేట్ మెయిన్ గేట్ ముందు ఆత్మహత్యాయత్నం చేశారు. ధీంతో అక్కడున్న పోలీసులు వారిని అడ్డుకున్నారు.

## ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ మార్చి 10(ప్రజాక్షేత్రం):** ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి 99 ఫిర్యాదులు రావడం జరిగిందని, వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు, ఇరిగేషన్, భూ సర్వే, గ్రామ పంచాయతీ, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలపై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్డిఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కర్బూజపై ఛాంపియన్ ట్రోఫీ..



**గొల్లపల్లి , మార్చి 10(ప్రజాక్షేత్రం) :** దుబాయ్ వేదికగా జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ2025 ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందినటువంటి ప్రముఖ సూక్ష్మ కళాకారుడు ఆచార్య గాలిపెల్లి చోలేశ్వర్ చారి.. కర్బుజాపై ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీని చెక్కాడు. దానిని ఐసీసీ టోర్నీని గెలిచిన కెప్టెన్ రోహిత్ శర్మ అండ్ టీమ్‌కు అంకితం ఇస్తున్నట్లు తెలిపాడు. గతంలో భారత దేశ క్రికెట్ విన్నింగ్ కోసం రావి ఆకుపై చిత్రాన్ని చెక్కి అంకితం ఇచ్చాడు. ఇలాంటి మరెన్నో సుద్దముక్కలపై ఆకులపై ఇలాంటి చిత్రాలు చెక్కి భారతదేశ విజయంలో పాల్గొన్నటువంటి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం వేములవాడలోని మైనార్టీ స్కూల్లో ఆర్ట్ టీచర్ గా పనిచేస్తున్న ఆచార్య గాలిపెల్లి చోలేశ్వర్ చారి ఈ ఆర్ట్‌ను చెక్కడాన్ని క్రికెట్ అభిమానులు అభినందించారు.

## తెలంగాణలో మారుతున్న రాజకీయం.. కలిసొచ్చేదెవరికి




**హైదరాబాద్ మార్చి 10(ప్రజాక్షేత్రం):** తెలంగాణలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయా.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీ బలం పెరిగిందా.. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీ మారబోతుందా.. రానున్న రోజుల్లో తెలంగాణలో ఏ పార్టీ బలం పెరగబోతుంది. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణ రాజకీయ పరిణామాలు రానున్న రోజుల్లో మారబోతున్నాయా అనే చర్చ మొదలైంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానంలో కాంగ్రెస్ ఓడి, బీజేపీ గెలవడంతో ఇక తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమే నంటూ కమలం నేతలు ప్రకటిస్తున్నారు. ప్రభుత్వంపై తక్కువకాలంలోనే ప్రజలు అసంతృప్తితో ఉన్నారని బీజేపీ ప్రచార చేస్తోంది. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో బీజేపీ గెలుపొందిందని, రెండు పార్టీలు కలిసి తమపై కుట్ర చేసినా తమకు గణనీయమైన సంఖ్యలో ఓట్లు వచ్చాయని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. రెండుచోట్ల బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. పోటీచేసిన ఒక స్థానంలో కాంగ్రెస్ పరాజయం చవిచూసింది. ఓవైపు బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంది. తెలంగాణ ప్రజలు కాంగ్రెసను నమ్మడం లేదని, రానున్న రోజుల్లో తామే ప్రత్యామ్నాయం అంటూ కమలం నేతలు చెప్పుకొస్తున్నారు. ఈక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం ద్వారా బీజేపీ బలపడిందా.. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడనుందా.. తెలంగాణలో రాజకీయ పరిణామాలు మారబోతున్నాయా.. మార్పులు వస్తే భవిష్యత్తులో ఏ రాజకీయపార్టీకి కలిసొస్తుందనే చర్చ జరుగుతోంది.

**గెలుపుతో ఉత్సాహం**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీ శ్రేణులు మంచి ఉత్సాహంతో ఉన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే ఊపుతో పనిచేసేందుకు హైకమాండ్ కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సత్తా చాటడం ద్వారా రానున్న అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్‌కు తాము మాత్రమే ప్రత్యామ్నాయమనే అభిప్రాయం ప్రజల్లో వచ్చేలనే పక్కా ప్లాన్‌తో బీజేపీ నేతలు ముందుకెళ్తున్నారు. అయితే ఇది బీజేపీకి అంత ఈజీ కాదనే అభిప్రాయాన్ని కొందరు రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. గతంలో దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో గెలవడంతో పాటు జీహెచ్ఎంసీలో సత్తా చాటిన బీజేపీ అసెంబ్లీ ఎన్నికల నాటికి చతకిలపడింది. రాష్ట్ర అధ్యక్షుడి మార్పుతో బీజేపీ రన్నింగ్ రేసులో వెనక్కి వెళ్లిపోయిదనే ప్రచారం జరిగింది. దీంతో2023 తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో బీజేపీ 8 శాసనసభస్థానాలను గెలుచుకుంది. ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా పుంజుకుని, 8 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది. తాజాగా రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవడం బీజేపీకి ప్లస్ పాయింట్‌గానే చెప్పుకోవచ్చు. ప్రస్తుతం తెలంగాణలో గతంతో పోలిస్తే బీఆర్ఎస్ బలం కొంత మేరకు తగ్గిందనే చర్చ సాగుతోంది. బీజేపీ బలపడుతున్నప్పటికీ రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను ఓడించే స్థాయిలో ఆ పార్టీ బలం పెంచుకోగలదా.. లేకుంటే బీఆర్ఎస్ తన బలాన్ని పెంచుకుని కాంగ్రెస్‌కు సవాల్ విసురుతుందా అనేది వేచి చూడాలి.

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో**

పట్టభద్రుల స్థానంలో బీజేపీ ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన అంజిరెడ్డిని అభ్యర్థిగా నిలబెట్టింది. ఆయనకు మెదక్ మినహా మిగతా మూడు జిల్లాల ప్రజలతో చెప్పుకోదగ్గ అనుబంధం లేదు. ఆయన కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు అంతగా తెలియదు. కానీ బీజేపీ క్షేత్రస్థాయిలో పని విధానం, నాయకుల మధ్య సమ్వయంతో ఈ సీటును గెలుచుకోగలిగింది. అభ్యర్థికంటే పార్టీని గెలిపించుకోవాలనే ప్రణాళికతో కమలం నేతలు ముందుకు వెళ్లారు.దీంతో యువతను బీజేపీ ఆకర్షించగలిగింది. మరోవైపు బీఆర్ఎస్ పోటీలో లేకపోవడంతో ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్న యువత బీజేపీ వైపు మొగ్గుచూపినట్లు తెలుస తోంది. ఈ పరిణామాలన్ని రానున్న రోజుల్లో బీజేపీకి ఎక్కువుగా కలిసిరావొచ్చనే చర్చ జరుగుతోంది.

## పోస్టల్ ఇన్సూరెన్స్ భళా.. బీమా ధీమాతోపాటు చక్కని ఆర్థిక ప్రయోజనాలు

**గ్రాడ్యుయేట్లకూ పీఎల్ఐ అవకాశం**



**హైదరాబాద్ మార్చి 10(ప్రజాక్షేత్రం):** జీవిత బీమా ఆకర్షణీయ రాబడులనూ అందిస్తే బాగుంటుంది కదూ. మనకు, మన కుటుంబ సభ్యులకు బీమా ధీమాతోపాటు చక్కని ఆర్థిక ప్రయోజనాలూ అందితే అంతకన్నా ఇంకేం కావాలి మరి. అయితే ఇలాంటి బెనిఫిట్స్, ఫీచర్లతోనే పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పీఎల్ఐ) అందుబాటులో ఉన్నది. ఇదేదో నిన్నమొన్న పరిచయమైనది కాదు.. 141 ఏండ్ల చరిత్ర ఉన్నదీ బీమాకు. నిజానికి ఆరంభంలో తపాలా శాఖ ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఓ సంక్షేమ పథకంగా మొదలైన పీఎల్ఐని.. ఆ తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులకు, భద్రతా సిబ్బందికి, సర్కారీ సంస్థల్లో కొలువులు చేస్తున్నవారికి వర్తింపజేశారు. కాలక్రమేణా వైద్యులు, ఇంజినీర్లు, న్యాయవాదులు, సీఏల వంటి ప్రొఫెషనల్స్‌తోపాటు బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో నమోదైన కంపెనీల ఉద్యోగులకూ అవకాశం ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల గ్రాడ్యుయేట్లకూ పీఎల్ఐ సౌకర్యాన్ని పొడిగించారు. ఇక ఈ బీమాలోని పథకాల విషయానికొస్తే..

యాంటిసిపేటెడ్ ఎండోమెంట్ అస్యూరెన్స్ (సుమంగళ్)
ఇదో మనీబ్యాక్ పాలసీ
1945 ఏండ్లవారు అర్హులు
పాలసీ కాలపరిమితి 1520 ఏండ్లు
15 ఏండ్ల పాలసీపై 6, 9, 12 ఏండ్లు పూర్తయితే 20 శాతం, మెచ్యూరిటీపై 40 శాతం బోనస్
20 ఏండ్ల పాలసీపై 8, 12, 16 ఏండ్లు పూర్తయితే 20 శాతం, మెచ్యూరిటీపై 40 శాతం బోనస్
ఏటా ప్రతీ వెయ్యికి రూ.48 చొప్పున బోనస్ లభిస్తుంది.

హోల్ లైఫ్ అస్యూరెన్స్ (సురక్ష)
1955 ఏండ్లవారు అర్హులు
బీమా రూ.20వేలురూ.50 లక్షలు
ప్రీమియంలు చెల్లించే వయసును 55, 58, 60 ఏండ్లుగా ఎంచుకోవచ్చు
పాలసీ తీసుకున్న నాలుగేండ్ల తర్వాత రుణ సదుపాయం
మూడేండ్లు దాటితే ఎప్పుడైనా పాలసీ సరెండర్‌కు అవకాశం
ఐదేండ్లలోపు సరెండర్ చేస్తే బోనస్ రాదు
ఐదేండ్లు దాటిన పాలసీల సరెండర్‌పై బోనస్‌ల్లో కోత
ఏటా ప్రతీ వెయ్యికి రూ.76 చొప్పున బోనస్ లభిస్తుంది
పాలసీదారుకు 59 ఏండ్లదాకా ఈ స్కీమ్‌ను ఎండోమెంట్ అస్యూరెన్స్ పాలసీలోకి మార్చుకోవడానికి వీలుంటుంది
పాలసీదారుకు 80 ఏండ్లు దాటితే లేదా పాలసీదారు చనిపోతే వారి వారసులకు బీమా సొమ్ము, దానిపై బోనస్ ప్రయోజనాన్ని చెల్లిస్తారు.W

కన్వర్టబుల్ హోల్ లైఫ్ అస్యూరెన్స్ (సువిధ)
1950 ఏండ్లవారు అర్హులు
కనీస బీమా రూ.20వేలు, గరిష్ఠ బీమా రూ.50 లక్షలు
పాలసీ తీసుకున్న నాలుగేండ్ల తర్వాత రుణ సదుపాయం
మూడేండ్లు దాటితే ఎప్పుడైనా పాలసీ సరెండర్‌కు అవకాశం
ఐదేండ్లలోపు సరెండర్ చేస్తే బోనస్ రాదు
ఐదేండ్లు దాటిన పాలసీల సరెండర్‌పై బోనస్‌ల్లో కోత
ఏటా ప్రతీ వెయ్యికి రూ.76 చొప్పున బోనస్ లభిస్తుంది
ఐదేండ్ల తర్వాత (ఆరేండ్లు దాటరాదు) ఎండోమెంట్ అస్యూరెన్స్ స్కీమ్‌లోకి మారవచ్చు. అప్పుడు బోనస్‌లూ అదే పద్ధతిలో లభిస్తాయి. అయితే కన్వర్షన్ లేకపోతే హోల్ లైఫ్ అస్యూరెన్స్‌గా పరిగణిస్తారు.

ఎండోమెంట్ అస్యూరెన్స్ (సంతోష్)
1955 ఏండ్లవారు అర్హులు
కనీస బీమా రూ.20వేలు, గరిష్ఠ బీమా రూ.50 లక్షలు
పాలసీ తీసుకున్న మూడేండ్ల తర్వాత రుణ సదుపాయం
మూడేండ్లు దాటితే ఎప్పుడైనా పాలసీ సరెండర్‌కు అవకాశం
ఐదేండ్లలోపు సరెండర్ చేస్తే బోనస్ రాదు
ఐదేండ్లు దాటిన పాలసీల సరెండర్‌పై బోనస్‌ల్లో కోత
ఏటా ప్రతీ వెయ్యికి రూ.52 చొప్పున బోనస్ లభిస్తుంది.

## మద్దతు ధర కోసం రోడ్డెక్కిన పసుపు రైతులు



**నిజామాబాద్ మార్చి 10(ప్రజాక్షేత్రం):** పసుపుకు కనీస మద్ధతు ధర కోసం జిల్లా రైతులు రోడ్డెక్కారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రధాన బస్టాండు ఎదుట రోడ్డుపై పసుపు రైతులు బైఠాయించి ధర్నా నిర్వహించారు. సుమారు వంద మందికి పైగా రైతులు నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు నుండి ర్యాలీగా బయలు దేరి బస్టాండు గేటు ఎదుట బైఠాయించి వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. దాదాపు గంటకు పైగా రోడ్డుపై రైతులు బైఠాయించడంతో.. వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. మార్కెట్ యార్డులో వ్యాపారుల సిండికేటుతో దళారులు మోసాలకు పాల్పడుతున్నారని, కష్టించి పండించిన పసుపుకు కనీస మద్ధతు ధర కూడా రాకుండా చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పసుపునకు కనీస మద్దతు ధర చెల్లించాలని, మార్కెట్ యార్డులో దళారుల మోసాలకు అడ్డుకట్ట వేయాలని రైతులు డిమాండ్ చేశారు.

**కలెక్టర్ వచ్చే వరకు కదలం..**

పసుపు రైతుల సమస్యపై అధికారులు కానీ, ప్రభుత్వం కానీ స్పందించడం లేదని రైతులు ఆరోపించారు. తమ సమస్య పరిష్కారం విషయంలో కలెక్టర్ వచ్చి సమాధానం చెపితే తప్ప కూర్చున్న చోటి నుండి కదిలేది లేదని రైతులు మొండి పట్టు పట్టారు. పచ్చబంగారానికి ప్రసిద్ధి చెందిన నిజామాబాద్ జిల్లా రైతులను ప్రభుత్వం మోసం చేస్తోందని, పసుపు బోర్డు ఏర్పాటు పేరుతో రైతులను ఇంకా మోసం చేస్తోందని రైతులన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**దళారుల చేతిలో గుప్పిట్లో యార్డు..**

తెలంగాణలో పసుపు అమ్మకాలకు ప్రసిద్ధి చెందిన నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డుపై అధికారుల ప్రభావం లేదని, యార్డు పూర్తిగా సిండికేట్ వ్యాపారులు, దళారుల గుప్పిట్లో ఉందని రైతులు ఆరోపించారు. మార్కెట్లో జరుగుతున్న మోసాలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తెచ్చినా, పాలక వర్గం దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోతోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు కూడా పసుపు రైతుల సమస్యపై స్పందించకుండా తప్పించుకు తిరుగుతున్నారని రైతులు విమర్శించారు. రైతులకు న్యాయంగా రావాల్సిన మద్ధతు ధరను రాకుండా చేసేందుకు వ్యాపారులంతా సిండికేట్ గా ఏర్పడి అతి తక్కువ ధరలను ఫిక్స్ చేసి అంతకే కొనుగోలు చేస్తామని నియంతలా వ్యవహరిస్తున్నారని ధర్నాలో రైతులు వ్యాపారుల తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యతా ప్రమాణాలన్ని పాటిస్తూ మార్కెట్ కు తీసుకొచ్చిన పసుపుకు కూడా వ్యాపారులు వంకలు పెడుతున్నారన్నారు. నాణ్యత విషయంలో వంకలు పెడుతూ తక్కువ ధరకే పసుపును కొంటూ రైతులను నిండా ముంచుతున్నారని వాపోయారు.

**రోజుల తరబడి మార్కెట్లోనే..**

జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండే కాకుండా జగిత్యాల జిల్లానుండి కూడా పెద్ద సంఖ్యలో రైతులు నిజామాబాద్ మార్కెట్ యార్డుకు పసుపును తీసుకొస్తున్నారని, అందరినీ వ్యాపారులు మోసం చేస్తున్నారని ధర్నాలో బైఠాయించిన రైతులు మండిపడ్డారు. పసుపుకు ఆశించిన ధర రావడం లేదని, ధర వచ్చాకే అమ్ముకుందామని ఆగిన రైతులను వారం రోజులకు పైబడి ఆగినా పసుపును కొనడం లేదన్నారు. ఎకరాల కొద్దీ విస్తరించి ఉన్న మార్కెట్లో వందల సంఖ్యలో పసుపు రాశులు పోసి రైతులు అమ్ముకోడానికి సిద్ధంగా ఉంచితే వ్యాపారులు కొన్ని కుప్పలను మాత్రమే పరిశీలించి, పసుపు నాణ్యతగా లేదని సర్టిఫై చేస్తున్నారని ఆవేదన చెందారు. రోజుల తరబడి మార్కెట్లోనే పసుపు కుప్పలకు కాపలా ఉండాల్సిన వస్తోందని రైతులంటున్నారు. చేసేది లేక విసిగిపోయి వ్యాపారులు చెల్లించిన ధరకే పసుపును అమ్ముకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు.

**పసుపు బోర్డు వచ్చింది..**
**పసుపుకు మంచి ధర మాత్రం రాలే..**

నిజామాబాద్ జిల్లా రైతుల దశాబ్దాల పోరాటంతో కేంద్ర ప్రభుత్వం జిల్లాకు పసుపు బోర్డు ఇచ్చినా, పసుపుకు మంచి మద్ధతు ధరను మాత్రం ఇవ్వడం లేదని రైతులు ఆరోపించారు. తాము పండించిన పసుపునకు కనీస మద్దతు ధర రూ.15 వేలు వస్తేనే పసుపు రైతులకు గిట్టుబాటవుతుందని, లేదంటే చాలా నష్టపోతామని వారన్నారు.

**కలెక్టర్ హామీతో ధర్నా విరమణ..**

గంటకు పైగా పసుపు రైతులు ధర్నా నిర్వహించడంతో పాటు కలెక్టర్ రావాలని డిమాండ్ చేయడంతో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కిరణ్ కుమార్ ధర్నా స్థలానికి వచ్చారు. రైతులతో మాట్లాడి వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. రైతుల సమస్యలను తాను అర్థం చేసుకోగలనని కిరణ్ కుమార్ అన్నారు. పసుపుకు మద్ధతు ధర లభించే విషయంలో తాను ఉన్నతాధికారులు, మార్కెట్ యార్డు అధికారులతో, వ్యాపారులతో మాట్లాడుతానని ధర్నాను విరమించాలని రైతులను కోరారు. రైతులు ససేమిరా అనడంతో వారిని సముదాయించి, మార్కెట్ యార్డుకు వెళ్లి మాట్లాడుదామని, పసుపును కూడా పరిశీలిద్దామని చెప్పడంతో రైతులు శాంతించి ధర్నాను విరమించారు. అనంతరం రైతులతో కలిసి అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ మార్కెట్ యార్డుకు వెళ్లారు. మార్కెట్ యార్డు అధికారులతో అడిషనల్ కలెక్టర్ మాట్లాడారు. రైతుల సమస్యపై దృష్టి సారించి మద్ధతు ధర విషయంలో సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు.

## చస్తే చావు... నీ ఇష్టం..!?

- ధరణి లో తలెత్తిన భూ సమస్య
- పరిష్కారం కోసం వెళ్లిన యువకుడిపై పేపర్ లు విసిరిన అధికారి
- చస్తే చావు నీ ఇష్టం అంటూ ఓ అధికారి నిర్లక్ష్య మాటలకు



**మెదక్ మార్చి 10(ప్రజాక్షేత్రం):** ధరణీ లో తలెత్తిన భూ సమస్య పరిష్కారం కోసం వెళ్లిన యువకుడిపై పేపర్ లు విసిరి చస్తే చావు నీ ఇష్టం అంటూ ఓ అధికారి నిర్లక్ష్య మాటలకు నిరసనగా మెదక్ జిల్లా కలెక్టరేట్ ఎక్కి యువకుడు ఆత్మహత్యాయత్నం కు ప్రయత్నించిన ఘటన సోమవారం మెదక్ కలెక్టరేట్ లో జరిగింది. బాధితుడి కథనం మేరకు మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం శమ్నాపూర్ కు చెందిన పట్నం సురేందర్ తండ్రి పేరిట 18 గంటల భూమి ఉంది. ధరణి పోర్టల్ లో సురేందర్ ఆధార్ తండ్రి రమేష్ పేరిట లింక్ అయింది. దీంతో సురేందర్ భూమి మార్పిడి చేసిన అది తండ్రి రమేష్ పేరిట ఉంటుంది. ఇటీవల సురేందర్ కొనుగోలు చేసిన భూమి కూడా తండ్రి ధరణీ లో చూపిస్తుంది. దీని వల్ల రైతుబంధు, పీఎం కిసాన్ యోజన తో పాటు వన్ బీ లో కూడా చూపడం లేదు. దీంతో హవేలీ ఘనపూర్ తహశీల్దార్ కార్యాలయం తో పాటు జిల్లా కలెక్టరేట్ లో ఫిర్యాదు చేస్తూ వస్తున్నాడు. రెవెన్యూ అధికారులు నాన్చుడు ధోరణి తప్పా భూ సమస్య ఇప్పటి వరకు పరిష్కారం కాలేదు. సురేందర్ అధికారుల చుట్టూ తిరిగినా స్పందన మాత్రం రావడం లేదు. అధికారులు మరుతున్నారే తప్పా ఏళ్లుగా సమస్య అలాగే ఉంటుంది. కొత్తగా వచ్చిన అధికారులు మాత్రం ఇన్నాళ్లు గాడిదలు కాశావా అనే మాటలు అవమానకరంగా భావించాడు. సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి వద్దకు వెళితే పేపర్ లు ముఖం పై కొట్టి చస్తే చావు అంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంతో అవమానంగా భావించిన యువకుడు మెదక్ కలెక్టరేట్ ఎక్కి ఆత్మహత్య యత్నానికి సిద్ధమయ్యాడు. తమ భూ సమస్య పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం తో పాటు వారి తీరు తో తాను కలెక్టరేట్ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు. అక్కడే ఉన్న పలువురు బాధితుడికి నచ్చజెప్పి అదనపు కలెక్టర్ నగేష్ కు వద్దకు తీసుకు వెళ్ళారు. తాను సిసి ఎల్ కు వెళ్లి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. డి ఆర్ వో ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు.



# ఏళ్ల తరువాత ఒకే వేదికపై 'గీత్, ఆదిత్య'

ఐఫా అవార్డు వేడుకలో ఆసక్తికర అంశం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటీనటులు షాహిద్ కపూర్, కరీనాకపూర్ పక్కపక్కనే ఉండి మాట్లాడుకోవడమే కాకుండా.. ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. సుమారు 18 ఏళ్ల తర్వాత వీరిద్దరూ కలిసి కనిపించడం బీటౌన్ ప్రియులను విశేషంగా ఆకర్షిస్తోంది. 2007లో విడుదలైన 'జబ్ వి మెట్'తో క్యూట్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు షాహిద్, కరీనా. ఈ సినిమాలో వీరు ఇద్దరు గీత్, ఆదిత్యలుగా ప్రేక్షకులను అలరించారు. ఈ సినిమా కంటే ముందు వీరిద్దరూ 'చుప్ చుప్ కే', 'ఫిదా', '36 చైనా టౌన్' వంటి ప్రాజెక్టుల్లో కలిసి పని చేశారు. దీంతో వీరిద్దరూ కొంతకాలం పాటు ప్రేమలో ఉన్నారు. 2007లో విడిపోయారు. ఆ తర్వాత కలిసి నటించినా, ఏదైనా ఈవెంట్స్‌లో పాల్గొంటే మాత్రం దూరం పాటిస్తూనే ఉన్నారు. తాజాగా జరిగిన ఐఫా కార్యక్రమంలో వీరిద్దరూ పక్కపక్కనే నిల్చొని కనిపించారు. తొలుత కొన్ని క్షణాల పాటు మాట్లాడుకోవడానికి ఇబ్బంది పడ్డారు. ఫైనల్‌గా సరదాగా మాట్లాడుకున్నారు. నవ్వుకుంటూ ఫొటోలు దిగారు. హగ్ చేసుకున్నారు. ఈ రీయూనియన్‌పై నెటిజన్లు స్పందిస్తూ.. "ఆదిత్య, గీత్‌లను(జబ్ వి మెట్‌లో వీరి పాత్రలు) ఇలా చూడటం సంతోషంగా ఉంది" అని కామెంట్స్ చేస్తున్నారు. దీనిపై షాహిద్ కపూర్ మాట్లాడారు. "ఇది మాకు ఏమాత్రం స్పెషల్ కాదు. చాలా కార్యక్రమాల్లో మేమిద్దరం కలుస్తూనే ఉంటాం. మాకు సాధారణ విషయమే. మా మీట్ ప్రేక్షకులను ఆకర్షిస్తే మంచిదే" అని అన్నారు.




# వరుస తెలుగు సినిమాలతో బిజీ అయిన అందాల భామ

ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయిన చిన్న సినిమాలు సంచలనమైతే అందులో నటీనటులు ఓవవర్ నైట్ లో ఫేమస్ అయిపోతారు. అలాంటి చిన్న సినిమాల్లో ఇటీవల రిలీజ్ అయిన ప్రదీప్ రంగనాద్ నటించి డ్రాగన్ ఒకటి. తెలుగు, తమిళ్ లో ఈ సినిమా మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రదీప్ సంగతి పక్కన బెడితే ఇందులో సెకెండ్ హీరోయిన్ గా నటించిన కయాదు లోహర్ బాగా ఫేమస్ అయింది. అమ్మడు స్కిన్ షోతో కుర్రాళ్లలో కాకలు పుట్టించింది. సొగసరి అందానికి యువత ఫిదా అవుతుంది. సోషల్ మీడియాలో ట్రెండింగ్ లోనూ నిలిచింది. అప్పడే తెలుగు సినిమాలు కూడా సైన్ చేస్తుందనే ప్రచారం జరుగుతోంది. విశ్వక్ సేన్ హీరోగా నటిస్తున్న ఓ సినిమాలో ఎంపికైందని సమాచారం. అయితే ఈ భామ కోలీవుడ్ లో ఇద్దరు స్టార్ హీరోల అభిమానుల మధ్య పెద్ద చిచ్చే రేపింది. ఇటీవల ఓ కాలేజ్ ఈవెంట్లో అభిమానులు మీకు ఇష్టమైన హీరో ఎవరని అడిగితే తలపతి విజయ్ పేరు చెప్పింది. సర్ అంటే చాలా ఇష్టమని తెలిపింది. అందులోనూ విజయ్ నటించిన తేరి సినిమా ఎన్నిసార్లు చూసానో? తనకే తెలియదంది. అయితే ఇదే బ్యూటీ గతంలో తన అభిమాన హీరోగా ధనుష్ పేరు చెప్పింది. అతడి హిట్ సినిమాల గురించి తెగ పొగిడేసింది. ఇలా ఇద్దరుహీరోల పేర్లు చెప్పడంతో? ఆ హీరోల అభిమానుల మధ్య చిచ్చు రేగింది. ఇద్దరు హీరోల అభిమానులు కయాదు ను లైక్ చేసిన వారు కావడంతో ఈ కుంపటి మొదలైంది. కయాదు కు మా హీరో మాత్రమే క్రష్ అంటూ ఇరువురు హీరోల అభిమానులు సోషల్ మీడియాలో యుద్ధానికి తెర తీసారు. అయితే కయాదు ఇలా చెప్పడానికి కారణం ఇద్దరు హీరోల అభిమానుల మధ్య మరింత ఫేమస్ అవ్వం కోసమే ఈ డ్రామాకి తెర తీసిందంటూ మరికొంత మంది అభిమానులు మండి పడుతున్నారు. దీనికి తెర పడాలంటే కయాదు హీరోలిద్దరు సమానమే అంటే తప్ప పంచాయతీ తెగదు.

# మరింత లేట్ తప్పదా 'రాజా'?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇటీవల సలార్, కల్కి వంటి సినిమాలతో బాక్సాఫీసును షేక్ చేశారు. ప్రస్తుతం భారీ ప్రాజెక్ట్‌స్‌తో ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నారు. డార్లింగ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ది రాజా సాబ్' భారీ అంచనాల మధ్య ఏప్రిల్ 10న విడుదల కాబోతుంది. తాజాగా, ఓ న్యూస్ నెట్టింట వైరల్ అవుతూ ప్రభాస్ అభిమానులను గందరగోళానికి గురయ్యేలా చేస్తోంది. 'రాజా సాబ్' షూటింగ్ పూర్తయినప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యమవుతున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు పూర్తైన ఫూటేజీ మూడున్నర గంటలు ఉండగా.. దానిని తగ్గించే ప్రయత్నంలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం.

